


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప మరియు అన్నమయ్యజిల్లా

గురువారం 15 జనవరి 2026

పేజీలు - 08


## రాయచోటి అస్తిత్వాన్ని

# కాపాడుకుందాం

### రాయచోటి జిల్లా డిమాండ్ పై ముఖ్యమంత్రితో చర్చిస్తా

### జేపీసీ నాయకులకు హామీ ఇచ్చిన రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షుడు ప్రసాద్ బాబు



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** రాయచోటి ప్రత్యేక జిల్లా సాధన కోసం జేఈసీ నాయకులు చేస్తున్న ఉద్యమం పై ముఖ్యమంత్రితో జేఏసీ నాయలకుల సమక్షంలోనే చర్చించి రాయచోటికి న్యాయం జరిగేటట్టు చేస్తామని రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్ బాబు అన్నారు. జేఏసీ నాయకులు బుధవారం ప్రసాద్ బాబుని కలిసి రాయచోటి ప్రత్యేక జిల్లా ఉద్యమం పై చర్చించిన అనంతరం జేఏసీ నాయకులు తయారుచేసిన 14 మండలాలలతో కూడిన రాయచోటి జిల్లా చిత్రపటంతో సహా వినతిపత్రం ఇచ్చారు. జిల్లాల పునర్విభజన అనంతరం అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లికి తరలిపోవడం వలన రాయచోటి ప్రజల్లో ఆందోళన ఉన్న మాట వాస్తవమని ఈ విషయంపై ప్రభుత్వంపై గట్టిగా ఒత్తిడి తెచ్చి భవిష్యత్తులో రాయచోటికి న్యాయం జరిగే విధంగా జేఏసీ డిమాండ్ ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తారని అన్నారు. రాయచోటి అస్తిత్వాన్ని కాపాడటానికి ఏ విధంగానైనా సరే తాను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సాధించు కోవడానికి పనిచేస్తానని ..మిగతా 2పేజీలో

## పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో

# సంక్రాంతి సంబరాలు

### ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీ నచికేత్ విశ్వనాథ్



కడప క్రైమ్ మేజర్ న్యూస్ : తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను ఈ తరం వారికి గుర్తు చేస్తూ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. బుధవారం ఉదయం కడప జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ సతీసమేతంగా ముఖ్య అతిథిగా హాజరై సంబరాలను ప్రారంభించారు. జిల్లా ఎస్.పి నేతృత్వంలో పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌ను పోలీస్ అధికారులు అందంగా ముస్తాబు చేశారు. భోగిమంటలు, రంగవల్లులు, హరిదాసు సంకీర్తనలు, గాలిపటాల హొరు, ఎడ్ల బళ్ల చప్పుడు, సంప్రదాయ పిండి వంటలు ఆహూతులను సంభ్రమాశ్చర్యాలకు లోనయ్యేలా చేశాయి. జిల్లా ..మిగతా 2పేజీలో

## విచ్చలవిడిగా

# కోడి పందాలు

### విచ్చలవిడిగా కోడి పందాలు

### చోద్యం చూసిన పోలీసుల

### ఎక్కడ చూసిన మంగతాయ్





**కడప, మేజర్‌న్యూస్:** పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా భోగి పండుగను ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. బుధవారం తెల్లవారుజాము నుంచి భోగి మంటలు వేసు కొని పాత జ్ఞాపకాలకు స్వస్తి పలికి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. అది ఒక్క ఎత్తు అయితే..! మరోపక్క పులివెందుల మండల పరిధిలోని , నల్లపురెడ్డి పల్లె, కొత్తపల్లె తదితర ప్రాంతాలలో ఇచ్చినవిడిగా కోళ్లకు కత్తులు కట్టి బరిలో నింపారు. రాష్ట్ర హైకోర్టు కోళ్లకు కత్తులు కట్టకుండా పందాలు ఆడుకోవచ్చు అని, జంతు బలులను నిషేధించాలని హైకోర్టు రాష్ట్రంలోని కలెక్టర్లు, ఎస్పీలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అవసరమైతే 144 సెక్షన్ విధించాలని పోలీసులను ఆదేశించింది. కానీ పోలీసులు కోడి పందాల వద్ద పోలీసుల జాడే కనిపించలేదు అంటే అర్థం చేసుకోవచ్చు? మరోపక్క కోడిపందాల సాటున విచ్చలవిడిగా మంగతాయ్! మూడుబుక్కలాట! మరో కొన్ని అసాంఘిక కార్యకలాపాలు యదేచ్చగా

## భోగి మంటల్లో జిల్లా మార్పు

# గెజిట్ ప్రతుల దహనం

### ప్రజల మనోభావాలను పట్టించుకోకుండా రాయచోటి జిల్లా కేంద్ర మార్పు అన్యాయం

### ప్రజలతో కలిసి వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి నిరసన



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** రాయచోటి జిల్లా కేంద్రాన్ని మార్పు చేసిన ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రజలతో కలిసి వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా రామాపురం మండలం సుద్దమల్ల గ్రామం, యర్రమరెడ్డి గారిపల్లెలోని తన నివాస ఆవరణంలో జిల్లా మార్పు గెజిట్ ప్రతులను భోగి మంటల్లో దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఒకసారి ప్రకటించిన జిల్లాను దేశ చరిత్రలో ఎక్కడా, ఎప్పుడూ మార్పు చేసిన దాఖలాలు లేవన్నారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా ఏర్పాటైన రాయచోటి జిల్లా కేంద్రాన్ని అకస్మాత్తుగా మార్పు చేయడం ప్రజల ఆశలను నాశనం చేసిన చర్యగా పేర్కొన్నారు. ఈ నిర్ణయం పూర్తిగా ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు. ఎటువంటి ముందస్తు నోటిఫికేషన్ లేకుండా, రాయచోటి ప్రజల మనోభావాలను పట్టించుకోకుండా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అన్యాయ చర్యపై నిరసనగా గెజిట్ ప్రతులను భోగి మంటల్లో దహనం చేసినట్లు తెలిపారు. కొంతమంది తెలిసీ తెలియని వ్యాఖ్యలు చేస్తూ జిల్లా కేంద్ర మార్పుపై వైఎస్ఆర్ సీపీ అధ్యక్షుడి వైఖరి ఏమిటని ప్రశ్నించడం అవివేకమన్నారు. జిల్లాను ఇచ్చిన నాయకుడే వైఎస్ఆర్ సిపి అధ్యకుడన్న సత్యాన్ని మరిచిపోవడం దురదృష్టకరమన్నారు. దేశ రాజధానిగా ఢిల్లీ ఉన్నట్టే, పరిపాలనా సౌలభ్యం కోసం రాష్ట్ర రాజధానులు, జిల్లా కేంద్రాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. గతంలో ఏర్పాటు చేసిన రాయచోటి జిల్లా కేంద్ర స్థానంలో ఏమి చేసినా జిల్లా కేంద్రానికి ధీటుగా ఏదీ రాదన్నారు. సంతోషంగా జరుపుకోవాల్సిన పండుగ నాడు రాయచోటి ప్రాంత ప్రజలకు జరిగిన అన్యాయంపై నిరసనను తెలియ చేస్తున్నామ న్నారు. ఈ ప్రభుత్వానికి భగవంతుడు మంచి బుద్ధి ప్రసాదించాలని ప్రార్థిస్తూ జిల్లా కేంద్ర మార్పు నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, రాయచోటి జిల్లా కేంద్రంగా అన్నమయ్య జిల్లా ను యథతథంగా కొనసాగించాలని శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

## రాయచోటి అస్తిత్వాన్ని కాపాడుకుందాం

(మొదటి పేజీ తరువాయి)




ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షులు టి.ఈశ్వర్ ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు ఉపాధ్యక్షులు జీవానందం గిరిబాబు యాదవ్ రామా శ్రీని వాస్ వీరబల్లి శ్రీనివాసులు, రమేష్ ఎంవి రమణ టీచర్ హరిబాబు, నాగార్జున ఇనాయతుళ్ళ, జనార్ధన, చెన్న కృష్ణ సర్పంచ్ వాసు, న్యాయవాదులు నాగముని, మల్లికార్జున శివకుమార్ ఉత్తేజ్ కుమార్ విద్యా వంతుల వేదిక నాయకులు రెడ్డయ్య రామారావు రాయచోటి చెన్నకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సాయినాథపురం యూత్ ఆధ్వర్యంలో ఉత్సాహంగా బోగి వేడుకలు



మైదుకూరు, మేజర్‌న్యూస్: మైదుకూరు మున్సిపాలిటీ లోని కడప రోడ్డులో గల సాయినాథపురం యూత్ ఆధ్వర్యంలో ఘనంగా భోగి వేడుకలు నిర్వహించారు. ఉద్యోగ, ఉపాధిరీత్యా వివిధ రాష్ట్రాల్లో ఉంటున్న యువకులు సంక్రాంతి పండుగ పురస్కరించుకొని స్వస్థలాలకు వచ్చారు. మూడు రోజుల సంక్రాంతి పండుగలో మొదటిది భోగి. లేమి చీకట్ల నుంచి భోగ వికాసాల్లోకి దారిచూపే ఆ మంటలనే భోగిమంటలు అంటాం. ఈ భోగి మంటలు అందరి ఇంట సరికొత్త వెలుగులు నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ,ఒకరికి ఒకరు భోగి పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ వేడుకలలో మూలె భరత్ రెడ్డి, పి. పవన్ కుమార్, సుబ్రహ్మణ్యం, పండుగాయాల సుబ్బయ్య, నవీన్ కుమార్, బండి నాగేంద్ర, పి.దస్తగిరి, కె.నాగేంద్ర, వీరభద్ర, బాలు, బ్రాహ్మయ్య, సాయి, జగన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణ భారత యోగా పోటిల్లో ప్రతిభ

### విధ్యార్థిని ఏ.కుమారి మూడో స్థానం కైవసం




**వేంపల్లె,మేజర్‌న్యూస్:** దక్షిణ భారత స్థాయి యోగా పోటిల్లో ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ విద్యార్థిని ఏ.కుమారి ప్రతిభ చూపి మూడో స్థానాన్ని కైవసం చేసుకుంది. హైదరాబాద్ లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్, నాచారం వేదికగా స్పోర్ట్స్ అథరిటీ ఆఫ్ ఇండియా, ఖేలో ఇండియా, అస్మితా యోజన ఆధ్వర్యంలో ఈనెల 11,12,13 న అస్మితా యోగాసనా సౌత్ జోన్ పోటిలు నిర్వహించారు. ఏపి, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, అండమాన్ నికోబార్ రాష్ట్రాల నుంచి క్రీడాకారులతో ఏ.కుమారి పోటి పడి ఈ ఘనత సాధించడం విశేషం. ప్రస్తుతం విద్యార్థిని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీలో సివిల్ ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. ఢిల్లీలో నిర్వహించే జాతీయ యోగాసనా పోటీలకు ఆ విద్యార్థిని ఎంపిక కావడం పట్ల డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, ఏఓ రవికుమార్, అకాడమిక్ డీన్ రమేష్, స్టూడెంట్ వెల్ఫేర్ వెంకటేష్, యోగా విభాగధిపతి భారతి లు అభినందించారు. అలాగే మరిన్ని విజయాలు సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు. చదువుతో పాటు యోగా వంటి క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థిని ఏ.కుమారి ఇతర విద్యార్థులకు ఆదర్శమని యోగా అధ్యాపకుడు సోమేపల్లి అశోక్ వెల్లడించారు.

## మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ



**వేముల, మేజర్‌న్యూస్:** జననేత సంక్షేమ పథకాల సృష్టికర్త మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి, వేముల మండలంలోని, వైఎస్సార్సీపీ మండల కన్వీనర్, జెడ్పీటీసీ, సర్పంచ్‌లకు,ఎంపీటీసీ లకు, మండల ప్రజలకు, మండల అధికారులకు, ప్రజా ప్రతినిదులకు ఉద్యోగులకు వ్యాపారులకు మండల సిబ్బంది కి, వైఎస్సార్సీపీ నాయకులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికీ బుధవారం వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంక్రాంతి సందర్భంగా వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి భోగి మంటల వెచ్చటి వెలుగులు పరిపూర్ణమైన ఆరోగ్యాన్ని ప్రసాదించాలని, అలాగే మకర సంక్రాంతి కాంతులతో ప్రతీ ఇల్లు సంక్షేమ, సౌభాగ్యాలతో శోభాయమానంగా వెలుగొందాలని,కమ్మనైన కనుమ తో ఆనందంగా జరుపుకోవాలని వేముల ఎంపీపీ ఆకాంక్షించారు. మండల ప్రజలందరికీ సంక్రాంతి ,కనుమ శుభాకాంక్షలు తెలిపారు.

## పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

(మొదటి పేజీ తరువాయి)



ఎస్.పి పోలీస్ పెరేడ్ మైదానంలో భోగి మంటను వెలిగించి సంబరాలకు శ్రీకారం చుట్టారు. ఎప్పుడు యూనిఫార్మ్ లో ఉండే పోలీసు అధికారులు, సిబ్బంది ఆటవిడుపుగా సంప్రదాయ దుస్తులలో తళుక్కున మెరిశారు. నిత్యం విధి నిర్వహణలో బిజీగా ఉండే పోలీసు అధికారులు అంతా తమ కుటుంబసభ్యులతో కలిసి ఒక్కచోటకు చేరి కుశల ప్రశ్నలు వేసుకుంటూ ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు ఎస్పీ బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాలకు ఒక ప్రత్యేకత ఉందని ఆయన పేర్కొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో 24 గంటలూ బిజీగా ఉండే పోలీసులు తమ కుటుంబ సభ్యులతో ఒక్కరోజైనా సంతోషంగా ఉండాలని, ఒక కుటుంబంగా పోలీసులు సంక్రాంతి వేడుకలు జరుపుకోవాలనే తలంపుతో వేడుకలు జరుపుకుంటున్నామన్నారు. నూతన సంవత్సరంలో పోలీస్ శాఖ నూతనోత్సాహంతో ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్.పి కె.ప్రకాష్ బాబు , ఏ.ఆర్ అదనపు ఎస్.పి బి.రమణయ్య, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎన్.సుధాకర్ , కడప డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు , ఎస్.బి ఇన్స్పెక్టర్ యు.సదాశివయ్య, డి.సి.ఆర్.బి సి.ఐ ఈశ్వర్ రెడ్డి, కడప నగర సి.ఐలు చిన్న పెద్దయ్య, ప్రసాద రావు, ఓబులేసు, ఎల్లమరాజు, రెడ్డెప్ప, బాలమద్దిలేటి, రామకృష్ణారెడ్డి, కృష్ణారెడ్డి మరియు ఎస్.ఐలు, ఆర్.ఐ లు శివరాముడు, శ్రీశైల రెడ్డి, సోమశేఖర్ నాయక్, కడప సబ్-డివిజన్ లోని సి.ఐ లు, ఆర్.ఎస్.ఐ లు స్వామి నాయక్, వెంకటేశ్వర్లు, చూడామణి, శ్రీనాథ్,, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, పోలీస్, డి.పి.ఓ సిబ్బంది పాల్గొన్నారు.



## భోగి, సంక్రాంతి, కనుమ పండుగలు - ఐక్యతకు ప్రతీకలు

### సంప్రదాయాలను కాపాడుకుంటూ పండుగలు జరుపుకోవాలి ఎస్సై శివ నాగిరెడ్డి



వల్లూరు, మేజర్‌న్యూస్: మండల ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలను వల్లూరు ఎస్సై శివ నాగిరెడ్డి తెలియజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భోగి పండుగ పాత చెడును విడిచి కొత్త ఆశలకు ఆరంభం అని తెలిపారు, సంక్రాంతి రైతుల పండుగగా ప్రకృతి, వ్యవసాయం పట్ల కృతజ్ఞత భావాన్ని తెలియజేస్తుందన్నారు, కనుమ పండుగ మన గ్రామీణ సంస్కృతి, పశుసంపద ప్రాధాన్యతను గుర్తు చేసే పండుగగా పేర్కొన్నారు, ఈ మూడు పండుగలు మన సంప్రదాయం, కుటుంబ ఐక్యత, సామాజిక సౌభ్రాతృత్వాన్ని చాటిచెప్పేవని అన్నారు, అన్ని వర్గాల ప్రజలు శాంతియుతంగా, ఆనందంగా పండుగలు జరుపుకోవాలని, సంప్రదాయాలను కాపాడుకుంటూ యువత ముందుకు సాగాలని సూచించారు, ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, పండుగ రోజుల్లో ప్రజలు సహకరించాలన్నారు.

## విచ్చలవిడిగా కోడి పందాలు

(మొదటి పేజీ తరువాయి)



జరుగుతున్న పోలీసులు అటువైపు కన్నెత్తి చూసిన పాపాన పోలేదనే ఆరోపణలు సర్వత్ర వ్యక్తమవుతున్నాయి? మంగతాయి, బుడబుక్కలాట మరో కొన్ని అసాంఘిక కార్యకలాపాలపై బుధవారం ఒక్కరోజే పులివెందుల మండలంలో లక్షల రూపాయలు చేతులు మారినట్లు స సమాచారం మూడబుక్క లాటలో సైతం చిన్నపిల్లలు కూడా పాల్గొని జూదమాడం విశేషం




## CHANGE OF NAME

MURADSABGARY SAMREEN (OLD NAME), PASSPORT NO. K4187685, R/O. D.NO. 3/143, TANGUTURU NANDALURU, NANDALUR (M), YSR KADAPA (DT), A.P., HEREBY CHANGED MY NAME AS SHAIK SAMREEN (NEW NAME), D/O. S.KHADER BASHA.

## CHANGE OF NAME

I, MURADSABGARY SHAJIDA BEGUM (OLD NAME), PASSPORT NO. K3167910, R/O, D.NO. 3/143-A, TANGUTURU, NANDALURU (M), YSR KADAPA (DT), A.P., HEREBY CHANGED MY NAME AS SHAIK SHAJIDA BEGUM (NEW NAME), W/O. S.KHADER BASHA.

సూర్య
www.suryaa.com
KADAPA
కడప జిల్లా
గురువారం
15 జనవరి 2026

## హత్యరాల ఆలయ ప్రధాన అర్చకుడు కన్నుమూత



రాజంపేట మేజర్ న్యూస్ : రాజంపేట మండలం హత్యరాల శ్రీ కామాక్షి సామెత త్రేత్రేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు పద్మనాభ శాస్త్రి బుధవారం తెల్లవారుజామున గుండెపోటుతో మరణించారని భక్తులు తెలిపారు. హత్య బాపిన పరమ పవిత్రమైన పరశురామ క్షేత్రంలో ఈయన చాలా కాలం నుంచి ప్రధాన అర్చకునిగా కొనసాగుతున్నారు. భక్తులందరికీ ఆయన సుపరిచితులు. గిరి ప్రదక్షిణ భక్తమండలి కమిటీ సభ్యులు, భక్తులు ఆయన మృతి పట్ల విచారణ వ్యక్తం చేశారు.

## భోగి మంటల కార్యక్రమంలో పాల్గొన్న శ్రీశైలం ఆలయ చైర్మన్



రాజంపేట మేజర్న్యూస్ : రాజంపేట లోని డివిఎన్ పల్లి గ్రామంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీశైలం దేవస్థానం ధర్మకర్తల్లి మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్ నాయుడు భోగి పండుగ సందర్భంగా శాస్త్రవేత్తంగా పూజ చేసి బుధవారం భోగి మంటలు వెలిగించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని తెలుగు ప్రజలందరికీ అతి పెద్ద పండుగ సంక్రాంతి అని అన్నారు.భోగి మంటల వెలుగులతో, భోగ భాగ్యాలతో ప్రతి ఇంట సుఖ సంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షిస్తూ.. అందరికీ భోగి పండుగ శుభాకాంక్షలు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి ఎన్ గిరీష్ మరియు పి రమణ మండల ఉపాధ్యక్షులు డాక్టర్ వేణు ప్రసాద్ రాజు బిజెపి సీనియర్ నాయకులు హిమగిరి యాదవ్ బిజెపి నాయకులు సురేష్ బాబు నాయుడు పెంచలయ్య నరసింహులు తదితరులు పాల్గొన్నారు

## రాయచోటి అస్తిత్వాన్ని కాపాడుకుందాం

### రాయచోటి జిల్లా డిమాండ్ పై ముఖ్యమంత్రి తో చర్చిస్తా జేఏసీ నాయకులకు హామీ ఇచ్చిన రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షుడు ప్రసాద్ బాబు




రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ : రాయచోటి ప్రత్యేక జిల్లా సాధన కోసం జేఈసీ నాయకులు చేస్తున్న ఉద్యమం పై ముఖ్యమంత్రితో జేఏసీ నాయకుల సమక్షంలోనే చర్చించి రాయచోటికి న్యాయం జరిగేటట్టు చేస్తామని రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్ బాబు అన్నారు. జేఏసీ నాయకులు బుధవారం ప్రసాద్ బాబుని కలిసి రాయచోటి ప్రత్యేక జిల్లా ఉద్యమంపై చర్చించిన అనంతరం జేఏసీ నాయకులు తయారుచేసిన 14 మండలాలలతో కూడిన రాయచోటి జిల్లా చిత్రపటంతో సహా వినతిపత్రం ఇచ్చారు. జిల్లాల పునర్విభజన అనంతరం అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లికి తరలిపోవడం వలన రాయచోటి ప్రజల్లో ఆందోళన ఉన్న మాట వాస్తవమని ఈ విషయంపై ప్రభుత్వంపై గట్టిగా ఒత్తిడి తెచ్చి భవిష్యత్తులో రాయచోటికి న్యాయం జరిగే విధంగా జేఏసీ డిమాండ్ ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తారని అన్నారు. రాయచోటి అస్తిత్వాన్ని కాపాడటానికి ఏ విధంగానైనా సరే తాను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సాధించు కోవడానికి పనిచేస్తానని ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షులు టి.ఈశ్వర్ ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు ఉపాధ్యక్షులు జీవానందం గిరిబాబు యాదవ్ రామా శ్రీనివాస్ వీరబల్లి శ్రీనివాసులు, రమేష్ ఎంవి రమణ టీచర్ హరిబాబు, నాగార్జున ఇనాయతుళ్ళ, జనార్ధన, చెన్న కృష్ణ సర్పంచ్ వాసు, న్యాయవాదులు నాగ ముని, మల్లికార్జున శివకుమార్ ఉత్తేజ్ కుమార్ విద్యావంతుల వేదిక నాయకులు రెడ్డయ్య రామారావు రాయచోటి చెన్నకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

### టీడీపీ మహిళా లీడర్ కోటపాటి సుబ్బమ్మ



సిద్ధవటం మేజర్ న్యూస్ : సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని సిద్ధవటం మండలం ఉప్పరపల్లెలోని ప్లే గ్రౌండ్లో బుధవారం మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ ప్రారంభ కార్యక్రమానికి జనసేన రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య, బిజెపి నేత గంగిరెడ్డి, టిడిపి మహిళా నాయకురాలు కోటపాటి సుబ్బమ్మ హాజరై టోర్నమెంట్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. యువత విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని వారు తెలిపారు.

## రాష్ట్ర ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల చైర్మన్ కలిసిన వై నారాయణరెడ్డి



పెనగలూరు మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల చైర్మన్ కస్తూరి కోటేశ్వర చౌదరి నీ ఆయన స్వగృహం కస్తూరి వారి పల్లి నందు పెనగలూరు మండల అధ్యక్షులు ఏంజెల నారాయణరెడ్డి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఆయన సన్మానించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా కస్తూరి కోటేశ్వర చౌదరి మాట్లాడుతూ కార్యకర్తల అభిప్రాయం మేరకు రాష్ట్ర నాయకత్వం పెనగలూరు మండల అధ్యక్షుడుగా ఎంజర్ల నారాయణరెడ్డి ని నియమించింది అని తెలుగుదేశం పార్టీలో కష్టపడిన కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని కావున తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఆశయల సాధనకుఅందరూ కలిసికట్టుగా పరిచేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో షేక్ షామీర్ భాష, కోలా మురళి,తాటిపోయిన ధన, కాకి శ్రీరాములు మరియు టిడిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## పేదలకు వైద్య విద్యను అందకుండా చేసేందుకు కంకణం కట్టుకున్న కూటమి ప్రభుత్వం: సిపిఐ

### 590,847 జీవో ప్రతులను భోగిమంటల్లో దగ్ధం చేసిన సిపిఐ




బి.కొత్తకోట,మేజర్ న్యూస్: రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పబ్లిక్ ప్రైవేటు పార్టనర్ (పిపిపి) పేరుతో పేద మధ్యతరగతి వర్గాలకు వైద్య విద్యను అందకుండా చేసేందుకు ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు అప్పనంగా కట్టబెట్టేందుకు కంకణం కట్టుకుని 590,847 జీవోలను తీసుకువచ్చిందని సిపిఐ తంబళ్లపల్లె నియోజకవర్గపు కార్యదర్శి ఎస్.మనోహర్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. భోగి పండుగను పురస్కరించుకొని బుధవారం ఉదయం ఐదు గంటలకు స్థానిక పిటిఎం రోడ్డు నందు సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భోగిమంటలను వేసి అందులో 590,847 జీవో ప్రతులను దగ్ధం చేశారు. వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేయడం మానుకోవాలని,తక్షణం ప్రజా వ్యతిరేక జీవోలను రద్దు చేయాలని,పేద మధ్యతరగతి వర్గాల విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయడం మానుకోవాలని,పిపిపి విధానాన్ని రద్దు చేయాలని,ప్రభుత్వమే మెడికల్ కాలేజీలను నడపాలని,కూటమి ప్రభుత్వ మొండి వైఖరి నశించాలని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా యస్.మనోహర్ రెడ్డి మాట్లాడుతూ; నూతన వైద్య కళాశాలలు ఏర్పాటు కోసం భూములు,భవనాల నిర్మాణం,వనరులు,మౌళిక సదుపాయాలతో పాటు సిబ్బందికి వేతనాలు కూడా ప్రభుత్వమే చెల్లించి కళాశాలల నిర్వహణను మాత్రం పిపిపి పేరుతో ప్రైవేటుకు అప్పగించడం ఎంతవరకు సబబో ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసేందుకు మొండిగా వ్యవహరించడం చూస్తుంటే ఇది "కూటమి ప్రభుత్వం" కాదని ఇది "కాళకూటమి ప్రభుత్వమని" ఘాటుగా విమర్శించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు ఎస్. తంబయ్యశెట్టి,ఎం.అష్రఫ్అల్లీ,పి.మంజునాథ్,జి.నారాయణస్వామి,ఎం. గంగులప్ప,హబీబ్, రామచంద్ర,షఫీ,రెడ్డప్ప, గంగాధర్,కిట్టన్న, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## టిప్పు సుల్తాన్ మైదానంలోకి బెంగళూరు బస్టాండ్ తరలింపు సబబు కాదు

### - నిరుపేదల జీవనోపాధిపై ప్రభావం చూపే ప్రమాదం - వైకాపా స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ షమీమ్ అస్లాం డిమాండ్



మదనపల్లె,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణం నడిబొడ్డున ఉన్నటువంటి బెంగళూరు బస్టాండును టిప్పు సుల్తాన్ మైదానంలోకి మారిస్తే చూస్తూ ఊరుకోమని,ఈ నిర్ణయం మైనార్టీలకు ఆమోదయోగ్యం కాదని వైఎస్ఆర్సిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్,ఏపీఎండిసి మాజీ చైర్ పర్సన్ షమీమ్ అస్లాం డిమాండ్ చేశారు.బుధవారం బెంగళూరు బస్టాండ్ నందు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వైసీపీ నాయకులతో కలిసి ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా షమీమ్ అస్లాం మాట్లాడుతూ బెంగళూరు బస్టాండును ఉన్నఫలంగా టిప్పు సుల్తాన్ మైదానంలోకి మారిస్తే ముస్లింల మనోభావాలు దెబ్బతింటాయన్నారు.వక్ఫ్ భూములకి రక్షణ కరువవుతుందన్నారు.ఇటీవల కాలంలో ఇక్కడ ప్రైవేటు వెహికల్స్ పెట్టడం,ఎగ్జిబిషన్స్,సర్కస్ వంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వచ్చిన ఆదాయం ఎవరికి చేరుతోందని ఆమె ప్రశ్నించారు.అంతేకాకుండా బీటీ కళాశాల వంటి చారిత్రాత్మక కళాశాలలను కార్యాలయాలకు కేటాయించడం బాధాకరమన్నారు.కలెక్టర్,ఎస్పీలకు తాము ఒకటే విజ్ఞప్తి చేస్తున్నామని మదనపల్లి పట్టణ పట్టణ పరిసరాలలో వందలాది ఎకరాలు కబ్జాలకు గురయ్యాయని,వాటిని కాపాడి అందులో ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించి అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.అనంతరం వైస్ చైర్మన్ నూర్ అజాం,కౌన్సిలర్ బిఏ ఖాజాలు మాట్లాడుతూ బెంగళూరు బస్టాండు మదనపల్లికి హృదయం లాంటిదన్నారు.ఈ ప్రాంతానికి ఎంతో చరిత్ర ఉందని,దాదాపు 5000 మంది సామాన్య ప్రజలు చిరు వ్యాపారాలు చేసుకుంటూ ఇక్కడ జీవనం సాగిస్తున్నారన్నారు.మదనపల్లి జిల్లా కేంద్రం కావడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీస్ అధికారులు ఈనెల 16వ తేదీ నుండి బెంగళూరు బస్టాండ్ మారుస్తున్నట్లు తెలిపారన్నారు.జిల్లా కేంద్రం ఏర్పాటును తాము స్వాగతిస్తున్నామని,అయితే ట్రాఫిక్ సమస్య పేరుతో బెంగళూరు బస్టాండ్ మరోచోటికి తరలిస్తే ఇబ్బందులు తప్పవన్నారు.బెంగళూరు నగరం ఎంతో అభివృద్ధి చెందిందని నడిబొడ్డున ఉన్నటువంటి కలాశ్యపాళ్యం బస్టాండుని అక్కడే ఉంచిన విషయాన్ని గుర్తుచేశారు.బెంగళూరు బస్టాండులో 70 శాతం మంది మైనార్టీలు,30 మైనార్టీ యేతరులు పూలు,పండ్లు,కూరగాయలు టిఫిన్ సెంటర్లు వంటి వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని,బెంగళూరు బస్టాండ్ మరోచోటికి తరలిస్తే వారి జీవనోపాధిపై ప్రభావం చూపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.దీనిపై స్థానిక ఎమ్మెల్యే,జిల్లా అధికారులు ఆలోచించి బెంగళూరు బస్టాండ్ మార్పు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేదంటే వైఎస్ఆర్సిపి ఇక్కడ వ్యాపారుల తరఫున ప్రజల తరఫున పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు షేక్ షబానా,పాల్ చంద్రశేఖర్,మహమ్మద్ రఫీ,వినుతా భాయి,స్థానిక వ్యాపారులు పాల్గొన్నారు.

# ప్రజల సానుభూతి కోసమే మాజీ ముఖ్యమంత్రి జగన్ తపన

**టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెల లింగారెడ్డి**




**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** ప్రజల సానుభూతి కోసమే మాజీ ముఖ్య మంత్రి జగన్ తపన పడుతున్నారని ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెల లింగారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఆయన నివాసంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో దివంగత ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖరరెడ్డి మరణం తర్వాత ఓదార్పు యాత్ర చేసి సానుభూతితో గెలిచిన జగన్, ప్రస్తుతం అప్పులు, రాయలసీమ ప్రాజెక్టులు, పారిశ్రామికీకరణ, ఉద్యోగాల విషయంలో తాను క్రెడిట్ కొట్టేయాలని జగన్ దుర్మార్గంగా ఆలోచిస్తున్నారని విమర్శించారు. వీటిపై బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. రాయలసీమ నీటి ప్రాజెక్టుల కోసం వైసీపీ హయాంలోనే అధికంగా ఖర్చు చేశామని మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాట్లాడటం సిగ్గు చేటన్నారు. ఆయన ముఖ్యమంత్రి గా వున్న సమయంలో వాస్తవానికి కేవలం 2000 కోట్ల రూపాయలే సీమ త్రాగు, సాగు నీటి ప్రాజెక్టుల కోసం ఖర్చు చేశారని, కానీ గాలేరు - నగరి, హంద్రీ నీవా పనులు చంద్రబాబు నాయుడు చేస్తే అవి తాను చేశానని చెప్పుకోవడం దారుణమన్నారు.

# ఘనంగా భోగి వేడుకలు



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల లోని వెంగముని రెడ్డి నివాసం దగ్గర చౌడమ్మ వీధిలో అలాగే పులివెందుల మండల పరిధిలోని గ్రామాలలో భోగి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భోగి పండగ సందర్భంగా బుధవారం నల్లపురెడ్డి పల్లె కొత్తపల్లి ఎర్రిపల్లి ఎర్రబెల్లి గ్రామాల్లో భోగి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున మూడు గంటలకు నాలుగు గంటల ప్రాంతంలోని ఇళ్లేముందిరా రంగుల ముగ్గులు వేసి భోగి మంటలను వెలిగించారు. సంక్రాంతి మూడు రోజులు వేడుకలను ఘనంగా గ్రామాల్లో నిర్వహించనున్నారు. భోగి సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# తెలుగు పండుగలు మన జీవన విధానం

**భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు - తహసీల్దార్ శ్రీవాణి**




వల్లూరు మేజర్‌న్యూస్: మండల ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలను వల్లూరు తహసీల్దార్ శ్రీవాణి తెలిపారు, ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ తెలుగు పండుగలు మన సంస్కృతి, జీవన విలువలను ప్రతిబింబించే విశిష్టమైనవని అన్నారు, భోగి పండుగ పాతను విడిచి పెట్టి కొత్త ఆలోచనలకు ఆరంభమని, సంక్రాంతి ప్రకృతితో మన అనుబంధాన్ని చాటిచెప్పే పండుగగా పేర్కొన్నారు, కనుమ పండుగ గ్రామీణ జీవన శైలి, పశుసంపద ప్రాముఖ్యతను గుర్తు చేస్తుందని వివరించారు, ఇలాంటి పండుగలు కుటుంబ బంధాలను బలపరుస్తాయని, సమాజంలో ఐక్యత, పరస్పర గౌరవాన్ని పెంపొందిస్తాయని తెలిపారు, ప్రతి ఒక్కరు మన సంప్రదాయాలను గౌరవిస్తూ, బాధ్యతాయుతంగా పండుగలు జరుపుకోవాలని సూచించారు, ప్రజలకు సేవ చేయడమే ప్రభుత్వ యంత్రాంగం లక్ష్యమని పేర్కొంటూ, మండల అభివృద్ధికి ప్రజల సహకారం ఎప్పుడూ అవసరమన్నారు..

# వీరబ్రహ్మేంద్ర స్వామి మఠాధిపతిగా ఎన్నికైన వెంకటాద్రి స్వాములు వారి పేరు మీద అర్చన



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో, వీరబ్రహ్మేంద్ర స్వామి మఠానికి మఠాధిపతిగా ఎన్నికైన శ్రీశ్రీశ్రీ వెంకటాద్రి స్వాముల వారి పేరు మీద, పులివెందుల పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో వేద పండితులు రాజేష్ శర్మ గారిచే అర్చన చేయించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు పైడిపాల నాగభూషణాచారి మాట్లాడుతూ, "ధర్మం క్షీణించిన వేళ ధర్మసంస్థాపనయే మఠాధిపత్య ధర్మమని పురాణాలు ఉపదేశించాయి. వేద--ఆగమ పరంపరలను అనుసరిస్తూ, లోకహితమే లక్ష్యంగా ఆధ్యాత్మిక చైతన్యాన్ని ప్రసరింపజేయు మహోన్నత బాధ్యతను నిర్వర్తించగల అర్హతలు వెంకటాద్రి స్వాముల వారిలో సమృద్ధిగా దర్శనమిస్తున్నాయి. వారి మఠాధిపత్యం భక్తసమాజానికి దిశానిర్దేశకంగా నిలుస్తుంది" అని పురాణోక్తి స్ఫూర్తితో ప్రశంసించారు. అనంతరం సంఘ ఉపాధ్యక్షులు వడ్ల మద్దులేటి ఆచారి మాట్లాడుతూ "పురాణ పరంపరలో మఠాలు ధర్మరక్షణకు కేంద్రబిందువులుగా నిలిచినట్లే, వెంకటాద్రి స్వాముల వారి నాయకత్వంలో వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం ఆధ్యాత్మిక చైతన్యానికి పీఠికగా వికసించాలని, వారి సేవలు సంప్రదాయం-సంస్కృతి పరిరక్షణకు శాశ్వత దివ్యదీపంలా ప్రకాశించాలని" స్వాముల వారి సేవలు విశ్వబ్రాహ్మణ సమాజానికి శాశ్వత ప్రేరణగా నిలవాలని" ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి బండికట్టు మహేష్ ఆచారి, ఉపకార్యదర్శి పొట్టిపాటి చక్రధర్ ఆచారి, కోశాధికారి జీవకుంట్ల చంద్రచారి, సంఘ కార్యవర్గ సభ్యులు సరాబు మహేశ్వరాచారి పాల్గొని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

# మహిళల ఆర్థిక స్వావలంబనే లక్ష్యం

**శక్తి సదన్‌లో మహిళలకు కుట్టు మిషన్లు, చీరల పంపిణీ చేసిన ఎమ్మెల్యే మాధవి రెడ్డి**



**కడప రూరల్ మేజర్‌న్యూస్:** మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలన్నదే కూటమి ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి పేర్కొన్నారు. కడప నగరంలోని వివేకానంద నగర్‌లో బుధవారం భారతరత్నా మహిళ మండలి శక్తి సదన్ 1 �డ 2, భారతరత్నా మహిళ మండలి అధ్యక్షురాలు ముల్లె సరస్వతి ఆధ్వర్యంలో జరిగిన కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవి ముఖ్య అతిథిగా పాల్గొని, మహిళలకు కుట్టు మిషన్లను అందజేసి, స్వయం ఉపాధి దిశగా వారిని ప్రోత్సహించారు. అనంతరం సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మహిళలకు చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ మహిళా సాధికారతకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ప్రతి మహిళా తన కాళ్లపై తాను నిలబడేలా తగిన శిక్షణ, ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. పండుగ పూట మహిళల ముఖాల్లో చిరునవ్వు చూడటం సంతోషంగా ఉందని, రాబోయే రోజుల్లో మహిళల కోసం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లేబర్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్ చంద్రమోహన్ రెడ్డి 3 డివిజన్ కార్పొరేటర్ సుదర్శన్ రెడ్డి, నాయకులు సుధాకర్ రెడ్డి గారు, పసుపులేటి మనోజ్, శక్తి సదన్ ప్రతినిధులు, లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం

**ప్రొద్దుటూరు ఏఎస్పీ విభూకృష్ణ**



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరు సబ్ డివిజన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపుతానని ప్రొద్దుటూరు నూతన ఏఎస్పీ విభూకృష్ణ తెలిపారు. ప్రొద్దుటూరు ఏఎస్పీగా బుధవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు సబ్ డివిజన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదని తెలిపారు. ప్రజలు కూడా అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం అందించి నివారణకు కృషి చేయాలన్నారు. కాగా 2021 బ్యాచ్ కు చెందిన విభూకృష్ణ గ్రేహౌండ్స్ అసాల్ట్ కమాండర్ గా పని చేస్తూ ఇక్కడికి బదిలీ అయ్యారు. ప్రొద్దుటూరు డీఎస్పీగా పని చేస్తున్న భావన హెడ్ క్వార్టర్ లో రిపోర్ట్ చేసుకోనున్నారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఏఎస్పీని ప్రొద్దుటూరు సీఐలు, ఎస్ఐలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# సంస్కృతి సాంప్రదాయాల కలయికే సంక్రాంతి

**-జనసేన నియోజకవర్గ కోఆర్డినేటర్ దేరెంగుల జగదీష్**



**ఎర్రగుంట్ల , మేజర్‌న్యూస్:** సంస్కృతి సాంప్రదాయాల కలయికే సంక్రాంతి అని జనసేన పార్టీ జమ్మలమడుగు నియోజకవర్గ కోఆర్డినేటర్ దేరెంగులు జగదీష్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని మాలెపాడు గ్రామంలో భోగి పండుగ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు ఈసమడుగు ఆదినారాయణ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వివేక్ బాబు జమ్మలమడుగు నియోజకవర్గ కోఆర్డినేటర్ దేరంగుల జగదీష్ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పండుగల వల్ల సమాజంలోని వ్యక్తుల మధ్య స్నేహభావం, ఐకమత్యం పెరుగుతాయని అన్నారు. పండుగలలో తెలుగు ప్రజలందరికీ ముఖ్యమైన పండుగ సంక్రాంతి అని తెలిపారు. మాలెపాడు గ్రామంలో జనసేన పార్టీ తరఫున చేపడుతున్న కార్యక్రమాలకి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ఎలాంటి సమస్య వచ్చినా జనసేన పార్టీ తరఫున తాము అండగా ఉంటామని తెలిపారు. గ్రామంలో జనసేన పార్టీ బలోపేతానికి ఆదినారాయణ చేస్తున్న కృషిని అభినందించారు. అనంతరం మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు బాలికలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం వీరబాదుడు ప్రభుత్వం

**ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి**



వేంపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం వీరబాదుడు ప్రభుత్వం అని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏరు దాటినంత వరకు ఓడమల్లన్న, ఏరుదాటక బోడి మల్లన్న అనేలా కూటమి పాలన తయారైందన్నారు. విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో రూ. 15485 కోట్లు అదనపు భారాన్ని వినియోగదారులపై మోపిందన్నారు. వాహనాలపై లైఫ్ ట్యాక్స్ 10 శాతం రహదారి భద్రతా సెస్సు, మద్యం బాటిల్ పై అదనంగా రూ.10 చొప్పున ఏడాదికి రూ.1391 కోట్లు మందు బాబులపై భారం మోపినట్లు తెలిపారు. వృత్తి పన్ను పెంపు, ఎస్జీఎస్టీ పై ఒక శాతం సెస్సు పెంచిందన్నారు. కోడలికి బుద్ధి చెప్పి అత్త తెడ్డు నాకిందన్న సామెతను కూటమి ప్రభుత్వం జ్ఞాపకం చేస్తోందని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో, సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఓటు ద్వారా కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని తులసిరెడ్డి హెచ్చరించారు.

## ప్రజల జీవితాల్లో సంక్రాంతి పండుగ కొత్త కాంతులు నింపాలి

### - ఆర్టీసీ 1,2 డిపోల ఈయు గౌరవాధ్యక్షులు నాగూర్ వలి ఆకాంక్ష



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : ఈ సంక్రాంతి ప్రజల జీవితాల్లో కొత్త కాంతులు నింపాలని ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు నాగూర్ వలి (షో ఆప్ శీనా) పేర్కొన్నారు.ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతి,సాంప్రదాయాలకు పర్వదినాలు అద్దం పడుతాయన్నారు.ముఖ్యంగా సంక్రాంతి పర్వదినాన్ని ప్రజలు ఎంతో ఘనంగా జరుపుకోవడం ఆనవాతీ అన్నారు.మూడురోజులపాటు భోగి,మకర సంక్రాంతి,కనుమలని సందడిగా జరుపుకుంటారని,గొబ్బెమ్మలు,రంగవల్లులు,పతంగులు,హరిదాసు కీర్తనలతో పల్లె సీమల పులకిస్తాయన్నారు.ధాన్యం ఇంటికి చేరిన వేళ రైతన్నల ఇంట సిరిసంపదలు వెల్లివిరిస్తాయన్నారు.మదనపల్లి ప్రాంతంలో అన్నిమతాల ప్రజలు ఐకమత్యంగా పర్వదినాలు జరుపుకుంటూ మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నారని కొనియాడారు.ఈ ఏడాది సీఎం చంద్రబాబు నాయుడు పాలనలో ఆంధ్రప్రదేశ్,ఎమ్మెల్యే షాజహాన్ బాషా పాలనలో మదనపల్లి నియోజకవర్గం సుభిక్షంగా మారాలని ఆకాంక్షించారు.

## రసవత్తరంగా క్రికెట్ టోర్నమెంట్ పోటీలు



సిద్ధవటం మేజర్న్యూస్ : సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేట గ్రామంలో ఎన్టీఆర్ గ్రౌండ్ నందు క్రికెట్ టోర్నమెంట్ పోటీలు రసవతంగా కొనసాగుతున్నాయని సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వాహకులు క్రికెట్ టోర్నమెంట్ పోటీలు నిర్వహించారు బుధవారం భోగి పండుగ సందర్భంగా కొమ్మ నాయన పల్లె , మాధవరం, గ్రామాలకు చెందిన క్రీడాకారులు ఈ క్రికెట్ టోర్నమెంట్ పోటీలలో పాల్గొన్నారు ఫైనల్లో మ్యాచ్ గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

## ఘనంగా వైఎస్సార్టీయు - 2026 క్యాలెండర్ల ఆవిష్కణ

### - హాజరైన నిస్సార్ అహమ్మద్,కనుగొండ మద్దిరెడ్డి



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్,సీనియర్ నాయకులు కనుగొండ మద్దిరెడ్డి చేతుల మీదుగా బుధవారం వైయస్సార్ టీచర్స్ యూనియన్ - 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది.సీనియర్ నాయకులు మద్దిరెడ్డి స్వగృహంలో జరిగిన క్యాలెండర్ ఆవిష్కరణకు మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్,మున్సిపల్ చైర్ పర్సన్ మనుజా రెడ్డి,కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి ముఖ్య అతిథులుగా విచ్చేశారు.ఈ సందర్భంగా వైయస్సార్ టీచర్స్ యూనియన్ నాయకులకు నిస్సార్ అహమ్మద్ అభినందనలు తెలిపారు.అబశ్రీశ్రీఅలాగే వైయస్సార్ టీచర్స్ యూనియన్ గత ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి గురించి ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో క్రియాశీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు.వైఎస్సార్టీయు యూనియన్ ఈ ఏడాది మరింత బలోపేతం కావాలని,ఉపాధ్యాయ సమస్యలపై అలుపెరగని పోరాటం చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి,రెడెప్ప రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి,నాగభూషణం రెడ్డి,హరినాథ్ రెడ్డి,నాగరాజ,జి.వి ప్రసాద్,నారాయణ రెడ్డి,కె.నాగరాజ్,ప్రసాద్ బాబు,కొత్తపల్లె మహేష్ బాబు,మజ్జిగ కేశవ యాదవ్,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,చెన్నకృష్ణ పాల్గొన్నారు. అబశ్రీశ్రీ

## ఈ రహదారుల్లో నడవాలంటే నరకమే

### పట్టించుకోని అధికారులు ఇబ్బందులు పడుతున్న ప్రజలు

సంబేపల్లి మేజర్న్యూస్ : మండల పరిధిలోని దేవపట్ల పంచాయతీ లోని దేవపట్ల మిట్ట వద్ద నుంచి అసంజి వాండ్ల పల్లెకు వెళ్లే రహదారిలో గత ఆరు సంవత్సరాల క్రితం కంకరపరిచి వదిలేశారు అప్పటినుంచి ఇప్పటివరకు ఆదారిలో వెళ్లాలంటే ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు పలుమార్లు సంబంధిత అధికారులకు విన్నవించుకున్న పట్టించుకున్న పాపాన పోలేదని స్థానిక ప్రజలు పేర్కొంటున్నారు శెట్టిపల్లి పంచాయతీలో కొత్తపల్లి బిడికి వెళ్లే రహదారి కూడా అలాగే ఉండిపోయింది ఇక్కడ కూడా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు గత ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో చేసేది ఏమీ లేక ప్రజలు మిన్నకుండిపోయారు ప్రస్తుతం కూటమి ప్రభుత్వమైన తమ గ్రామాలకు రోడ్లు బాగు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు నిత్యం రహదారిలో వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నామని అధికారులకు ప్రజాప్రతినిధులకు తెలిపిన ఎవరు పట్టించుకోవడంలేదని వాపోతున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కారు వేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు





## మిట్స్ యూనివర్సిటీతో స్వాస్థ ఆసుపత్రి అవగాహన ఒప్పందం

### - యూనివర్సిటీ వైస్ ఛాన్సులర్ డాక్టర్ సి.యువరాజ్ వెల్లడి

కురబలకోట,మేజర్ న్యూస్ : మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టూ బి యూనివర్సిటీతో ప్రముఖ సామజిక వేత్త,పద్మ భూషణ్ డాక్టర్ మొహమ్మద్ అలీ సత్సంగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న స్వాస్థ ఆసుపత్రి అవగాహన ఒప్పందం చేసుకుంది.ఇందులో భాగంగా బుధవారం యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ డాక్టర్ సి.యువరాజ్ స్వాస్థ హాస్పిటల్ యాజమాన్యంతో మిట్స్ ఇంజనీరింగ్ కాలేజ్ ప్రారంభం నుండి యూనివర్సిటీ స్థాయికి వచ్చిన ప్రస్తానం గురించి తెలిపారు.మిట్స్ డీమ్డ్ టూబి యూనివర్సిటీ నందు యాజమాన్యం విద్యార్థులకు,అధ్యాపకులకు,టీచింగ్,నాన్ టీచింగ్ సిబ్బందికి,అందిస్తున్న మౌళిక వసతులు,మిట్స్ విద్యార్థులు ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీలలో వారు పొందిన ఉద్యోగాలు గురించి తెలిపారు.ఈ కార్యక్రమంలో స్వస్థత హాస్పిటల్ డాక్టర్ ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ సత్సంగ్ ఫౌండేషన్ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు గిరిజనులు,పేదవారికి ఉచితంగా అందిస్తున్న విద్య,వైద్యం,తాగునీరు,గురించి తెలిపారు.అంతేకాకుండా మొహమ్మద్ అలీ (ఎం ) మదనపల్లిలోని నక్కలదిన్ని వద్ద అదునాతన సౌకర్యలతో పేద ప్రజల కోసం స్వాస్థ హాస్పిటల్ నిర్మించారని,హాస్పిటల్ నందు డెంటల్,ఆర్థో,గైనిక్,అస్తామా,న్యూరో వంటి జబ్బులకు ప్రముఖ పేరు పొందిన డాక్టర్స్ బృందం ఉన్నదని,పేదవారికి కేవలం బెడ్ ఛార్జ్,ల్యాబ్ చార్జస్ మాత్రమే తీసుకుంటూ మందులు కూడా ఉచితంగా ఇస్తున్నామని అదేవిధంగా మిట్స్ విద్యార్థులకు,అధ్యాపకులకు,నాన్ టీచింగ్ సిబ్బందికి ఉచితంగా కన్సల్టేన్సీ ఇస్తామని తెలిపారు.మిట్స్ డీ మ్డ్ టూబి యూనివర్సిటీ వారితో ఎం.ఓ.యూ చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ డాక్టర్ సి.యువరాజ్,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రవికుమార్,రిజిస్టర్ డాక్టర్ ప్రదీప్ కుమార్,వివిధ డిపార్ట్మెంట్ విభాగాధిపతులు,స్వాస్థ హాస్పిటల్ ఆర్.ఎం.ఓ డాక్టర్ ఆదర్శ్ రెడ్డి,అడ్మిన్ కరుణాకర్ పాల్గొన్నారు.




## రాందేవ్ మహిళా మండలిచే చైతన్య సంస్థలో అన్నవితరణ

మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : మదనపల్లె పట్టణం దేవత నగర్,చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నందు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని రాందేవ్ మహిళా మండలి వారు సంస్థను సందర్శించి పిల్లలు,ఆనంద వృద్ధాశ్రమంలోని వృద్ధులను పరామర్శించి ఒకరోజు పూర్తిగా అన్నప్రసాద వితరణ చేశారు.అదేవిధంగా దుప్పట్లు,టవల్స్,తిను బండారాలు,బకెట్లు అందజేశారు. పిల్లలకు భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రెటరీ కవితా రాణి మాట్లాడుతూ మదనపల్లి రామదేవ్ మహిళా మండలి వారు ప్రతి పండుగను చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు.సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేయడమే కాకుండా పిల్లలకు మరియు వృద్ధుల అవసరాలను తెలుసుకుని సహాయ సహకారాలు అందిస్తున్న వారిలో రాందేవ్ మహిళా మండలి ముందు ఉంటారన్నారు.సంస్థ అభివృద్ధికి వీరి దాతృత్వం చెప్పుకోదగ్గదని కితాబునిచ్చారు.మదనపల్లి రాందేవ్ మహిళా మండలి మహిళ మూర్తులకు సంక్రాంతి శుభాకాంక్షలతోపాటు కృతజ్ఞతలు తెలియజేశారు.




## శ్రీజ డైరీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

తంబళ్లపల్లె, మేజర్ న్యూస్: తంబళ్లపల్లె మండలంలోని రెడ్డికోటలో బుధవారం సంక్రాంతి పండుగ వేళ మన హిందూ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబిస్తూ శ్రీజ మహిళా ప్రొడ్యూసర్స్ కంపెనీ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించడం తో స్థానిక ప్రజలు పులకించిపోయారు. భోగి పండుగ సందర్భంగా తురకపల్లి క్లస్టర్ పరిధిలోని రెడ్డికోట డైరీ ప్రాంగణంలో డైరీ మహిళా చైర్మన్ శ్రీదేవి సారధ్యంలో మహిళల రంగవల్లుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున మహిళలు ముగ్గుల పోటీల్లో పాల్గొని మన సంస్కృతి సాంప్రదాయ కోలాటాలు వేసి అలరించారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీదేవి మాట్లాడుతూ మన హిందూ పండగలు మన సంస్కృతికి నిలువుటద్దమని వాటిని కొనసాగించి నేటి ఆధునిక సమాజానికి స్ఫూర్తి నివ్వాలన్నారు. పచ్చటి గ్రామ సీమల్లో ప్రకృతి వ్యవసాయతో పాడి పంటలు అభివృద్ధి చెంది పల్లె సీమల లోగిళ్లు సంక్రాంతి సంబరాలతో కళకళ లాడాలన్నారు. అనంతరం ముగ్గుల పోటీలో ప్రతిభ కనబరిచిన మహిళలకు చైర్మన్ తో పాటు డైరెక్టర్ చంద్రకళలు మొదటి, ద్వితీయ బహుమతులుగా చీరలు, బ్యాగులు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ మేనేజర్ మధుసూదన్, ఏరియా మేనేజర్ ఎర్రి స్వామి, శ్రీజ డైరీ ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో మహిళలు, ప్రజలు సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు.



## భోగి వెలుగులు ప్రతి ఒక్కరి జీవితాల్లో చీకట్లను తొలగించాలి

### భోగి సంబరాల్లో కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి



కడప రూరల్ మేజర్ న్యూస్: భోగిమంటల వెలుగులు ప్రతి ఒక్కరి జీవితాల్లో చీకట్లను తొలగించాలని ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే మాధవి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని పోలీస్ గ్రౌండ్ లో బుధవారం సంక్రాంతి సంబరాల్లో భాగంగా భోగి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకకు ఎమ్మెల్యే మాధవి, శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రజలు, కార్యకర్తలతో కలిసి సాంప్రదాయబద్ధంగా భోగి మంటలు వేసి, అందరిని ఆత్మీయంగా పలకరిస్తూ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర సుభిక్షంగా ఉండాలని, ప్రజల ఇండ్లలో భోగభాగ్యాలు వెల్లి విరియాలని కోరుకున్నారు. గత దశాబ్ద కాలంగా పెండింగ్ సమస్యలను పరిష్కరిస్తూ, అభివృద్ధి పథంలో నియోజకవర్గాన్ని ముందుకు తీసుకు వెళు న్నామని చెప్పారు. ఈ పండుగ ప్రజలందరికీ సరికొత్త ఆశలు నింపాలని అన్నారు. ఈ భోగి సంబరాల్లో డివిజన్ల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజల్లో మాజీ సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు



వేంపల్లె మేజర్ న్యూస్: ధనుర్మాసం సందర్భంగా వేంపల్లె గ్రామ పంచాయతీ మాజీ ఇంఛార్జీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. బుధవారం స్థానిక శ్రీవెంకటేశ్వర స్వామి, శ్రీఆంజనేయ స్వామి ఆలయాల్లో ప్రత్యేక ఆహ్వానం పలుకుతూ శాలువ, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి శోభ ప్రతి ఇంట్లో సంతరించాలి, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు. అలాగే సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పాత బాధలు వెళ్లి- సంక్రాంతితో కొత్త సంతోషాలు రావాలి

### సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన పులివెందుల పట్టణ వైకాపా అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్: అన్ని వర్గాల ప్రజలు పాడిపంటలతో సుఖ సంతోషాలతో జీవించాలని ఆయురారోగ్యాలు కలగాలని, పాత బాధలు వెళ్లి 2026 ఈ సంక్రాంతి పండుగతో కొత్త సంతోషాలు రావాలని సంక్రాంతి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కాంతులు నింపాలి, వైసిపి ప్రజాప్రతినిధులకు శ్రేయోభిలాషులకు అభిమానులకు శ్రేయోభిలాషులకు ప్రతి ఒక్కరికి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు పులివెందుల పట్టణ వైకాపా అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా హాల్ గంగాధర్ రెడ్డి సంక్రాంతి పండుగను పురస్కరించుకుని తన మనసులోని భావాలను పంచుకుంటూ , చెరుకులోని తీయదనం, పాలలోని తెల్లదనం, గాలిపటం లోని రంగుల అందం, మీ జీవితాలలో సంక్రాంతి పండుగ ఆనందం నింపాలని, భోగి భాగ్యాలతో, సంక్రాంతి సిరిసంపదలతో, కనుమ కనువిందుగా, మామిడి తోరణాలతో, ముత్యాల ముగ్గులతో పసుపు కుంకుమలతో పచ్చ తోరణం తో కలకలలాడే వాకిళ్ళతో మీ ఇల్లు ఆనంద నిలయం సుఖశాంతులతో పండుగ జరుపుకోవాలని కోరుకుంటూ, గతంలో ఉన్న పాత బాధలు వెళ్లి ఈ సంక్రాంతి పండుగతో కొత్త సంతోషాలు ప్రతి ఇంట రావాలని హాల్ గంగాధర్ రెడ్డి ఆశిస్తూ ప్రతి ఒక్కరికి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## మఠాధిపతికి అభినందన వెల్లువ



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్. మంగళవారం మఠాధిపతిగా బాధ్యతలు చేపట్టిన వెంకటాద్రి స్వామికి నాయకులు పుర ప్రజలు ప్రముఖులు అభినందనలు తెలుపుతున్నారు. కొన్నేళ్లుగా మఠాధిపత్యం కోసం వెంకటాద్రి స్వామికి సహకారం అందించిన ఆయనే మఠాధిపతి కావాలని కోరుకున్న ప్రముఖులు కందిమల్లాయపల్లె పుర ప్రజలు మఠాధిపతి దంపతులను కలిసి అభినందించారు. మండల పార్టీ తెదేపాధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు కానాల మల్లికార్జున్ రెడ్డి కుటుంబ సమేతంగా వచ్చే అభినందనలు తెలిపి వారి ఆశీర్వాదం పొందారు.

## మండల స్థాయి కబాడీ పోటీలలో విజేతగా నిలిచిన గుడిపాడు జట్టు





దువ్వూరు, మేజర్ న్యూస్ : దువ్వూరు మండలం గుడిపాడు గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామంలోని కొత్త రామాలయం నందు మండల స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించారు. మంగళవారము, బుధవారము రెండు రోజులు 13 జట్లు కబాడీ పోటీలలో పాల్గొని ఆట ఆడారు. ఈ పోటీలలో గుడిపాడు సూర్య జట్టు విజేతగా నిలవడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. విజేతగా నిలిచిన గుడిపాడు సూర్య జట్టుకు పదివేల రూపాయలు మొదటి బహుమతి అందజేయడం జరిగింది. ద్వితీయ బహుమతి మాచనపల్లె గ్రామానికి చెందిన జట్టుకు 6000 రూపాయలు బహుమతి అందజేయడం జరిగింది. మూడో బహుమతిగుడిపాడు గ్రామానికి చెందిన రఫీ జట్టుకు 3000 రూపాయలు బహుమతి అందజేయడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు. గెలిచిన వారికి గ్రామ పెద్దలు బహుమతులు అందజేయడం జరిగింది.దువ్వూరు ఎస్సై ధనుంజయుడు ఆధ్వర్యంలో పోలీసులు ఎలాంటి అవాంఛనీయ. సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు నిర్వహించారు

## ముక్కా రూపానంద రెడ్డికి పెయింటింగ్‌ని బహూకరించిన కటకం మాధవ ,జానకి రమణ




రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ : బుధవారం సంక్రాంతి పండుగ సందర్భంగా తిరుపతి ఆర్ట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కటకం మాధవ పావని కన్స్ట్రక్షన్ అధినేత కటకం జానకి రమణ నియోజకవర్గం టీటీపీ పార్టీ ఇంచార్జి కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ముక్కా రూపానంద రెడ్డి కుటుంబశీ ఆయిల్ పెయింటింగ్ ని బాహుకరించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ కు జనసేన అధినేత డీప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కలిసి ఉన్న అయిల్ పెయింటింగ్ ని బహుకరించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. కేశం శెట్టి రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అనంతరాజుపేట ఎగువపల్లి, వెంకట్ రెడ్డి పల్లి కూటమి నాయుకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగ్గుల పోటీలు



లింగాల మేజర్ న్యూస్: లింగాల మండలంలోని తేర్నాంపల్లి మరియు అక్కులు గారి పల్లె గ్రామాలలో భోగి, సంక్రాంతి పండుగలను పురస్కరించుకుని ప్రతి ఏటా నిర్వహిస్తున్న సంప్రదాయ ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ విజయభాస్కర్ రెడ్డి, మరియు నర్రెడ్డి నాగేశ్వర్ రెడ్డి మరియు గ్రామ ప్రజల సహకారంతో ఆ గ్రామ స్కూల్ ఆవరణంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని రంగురంగుల ముగ్గులతో గ్రామ వీధులను కళకళలాడించారు. పోటీల్లో విజేతలకు మొదటి బహుమతి -- రైస్ కుక్కర్ రెండవ బహుమతి -- మిక్సీ మూడవ బహుమతి -- విజిల్ కుక్కర్ అందజేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం ఇలాంటి ముగ్గుల పోటీలు నిర్వహించడం వల్ల సంప్రదాయాలు నిలబడుతున్నాయని, పండుగలను ఎంతో ఆనందంగా జరుపుకుంటున్నామని వారు తెలిపారు. గ్రామంలో ఈ కార్యక్రమం పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహంగా మార్చిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు పిల్లలు పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా పరిగణించాలి : డి.ఎస్.పి రాజేంద్రప్రసాద్






పోరుమామిళ్ల మేజర్ న్యూస్. : పోరుమామిళ్ల పట్టణంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ మరియు ఎస్సై ల ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా పోలీస్ మెగా షటిల్ టోర్నమెంట్ ను ఈనెల 12 13 14 వ తేదీలలో నిర్వహించారు. ఈ టోర్నమెంట్లో కడప నెల్లూరు ప్రకాశం జిల్లాల నుండి దాదాపు 40 టీములు పాల్గొన్నాయి. బుధవారం చివరి రోజున మ్యాచ్ లు హోరాహోరీగా జరిగాయి. ఈ టోర్నమెంట్ లో గిద్దలూరు చెందిన క్రీడాకారులు ప్రణయ్, సాయి లు మొదటి బహుమతి15000 రూపాయలు, పోరుమామిళ్ల కు చెందిన క్రీడాకారులు బాల సురేంద్ర లు రెండవ బహుమతి 10000 రూపాయలు, మూడవ బహుమతిని పోరుమామిళ్ళకు చెందిన క్రీడాకారులు బంటి, లోకేష్ లు 7,000 రూపాయలు, నాలుగవ బహుమతి పొద్దుటూరు కు చెందిన క్రీడాకారులు విష్ణు, సందీప్ లు 5000 రూపాయల బహుమతులను గెలుచుకున్నారు. గెలిచిన జట్టు క్రీడాకారులకు డిఎస్పి రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా నగదు, మెమొంటో లు, కప్పులను అందించారు. అనంతరం డిఎస్పి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సర్కిల్ ఇన్స్పెక్టర్ మరియు ఎస్సై ల ఆధ్వర్యంలో పోలీస్ మెగా షటిల్ టోర్నమెంట్ను జరపడం శుభపరిణామం అన్నారు. క్రీడలు మానసిక శారీరక ఉల్లాసానికి దోహదం చేస్తాయన్నారు. ప్రతి ఒక్క క్రీడాకారుడు గెలుపు ఓటములను సమానంగా పరిగణించాలి అన్నారు.ప్రతి ఒక్కరూ దైనందిన జీవితంలో క్రీడల కొరకు కొంత సమయాన్ని ఖచ్చితంగా కేటాయించాలన్నారు. ఓడిపోయామన్న ఆలోచనను క్రీడాకారుడు పరిగణలోకి తీసుకోకుండా తర్వాత మ్యాచ్లో కచ్చితంగా గెలవాలన్న కసితో క్రీడలు ఆడాలన్నారు. యువకులు వేరే క్రీడలలో పాల్గొనకుండా ఇలాంటి మంచి క్రీడల్లో పాల్గొని మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. అనంతరం షటిల్ క్లబ్ క్రీడాకారులు డిఎస్పి ని శాలువాలతో సత్కరించారు. ఈ షటిల్ టోర్నమెంట్ ను కార్య నిర్వాహకులు చంద్రశేఖర్, జమాల్, నజీర్, మల్లికార్జున, ఉస్మాన్, సురేంద్ర తదితరులు విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ హేమ సుందర్ రావు, ఎస్సై కొండారెడ్డి, కాశినాయన ఎస్సై యోగేంద్ర, కలసపాడు ఎస్సై సుభాన్ లు పాల్గొన్నారు

## గుండ్రే సుబ్బారెడ్డి తల్లి భౌతికకాయానికి నివాళులర్పించిన మంత్రి



**సంబేపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పిఎన్ కాలనీ గ్రామం గొల్లపల్లి కు చెందిన టీడీపీ నాయకులు గుండ్రే సుబ్బారెడ్డి తల్లి భౌతిక కాయానికి నివాళులర్పించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి. అనారోగ్య కారణాల వల్ల మృతి చెందిన విషయం తెలుసుకొని బుధవారం ఆమె మృతదేహానికి నివాళులు అర్పించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. .ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు వంగిమల శివప్రసాద్ రెడ్డి, సర్పంచ్ మోహన్, దేవరాయ నల్ల గంగమ్మ ఆలయ కమిటీ చైర్మన్ సుబ్బరాజు యాదవ్, పిఎన్ కాలనీ గ్రామ టిడిపి అధ్యక్షులు కొండమర్ల రామచంద్ర టిడిపి నాయకులు, భాస్కర్, మాదం బసిరెడ్డి, గిడ్డయ్య కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి బలోపేతానికే నూతన కమిటీలు ఏర్పాటు

**- వైకాపా మాజీ జిల్లా ఉపాధ్యక్షులు పాగొండ ఖలీల్ అహ్మద్ స్పష్టం**



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** క్షేత్రస్థాయిలో వైయస్సార్సీపిని బలోపేతం చేయడానికే నూతన కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు వైకాపా మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు,మాజీ ఎంపిపి పాగొండ ఖలీల్ అహ్మద్ పేర్కొన్నారు.బుధవారం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని తన ఫామ్ హౌస్ నందు బి.కొత్తకోట నగర పంచాయతీ పరిధిలో వార్డ్ అబ్జర్వర్లను నియమించారు.ఈ సందర్భంగా ఖలీల్ అహ్మద్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి నాయకులు,కార్యకర్తలు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు.పార్టీకి నిస్వార్థంగా సేవలు అందించే వారికి పదవులలో తగిన ప్రాధాన్యత ఉంటుందన్నారు.తంబళ్లపల్లి నియోజకవర్గం వైసీపీ నాయకులు,కార్యకర్తలకు ఎమ్మెల్యే ద్వారకన్న అన్నివేళలా అండగా ఉంటున్నారని కొనియాడారు.రోడ్డు ప్రమాదంలో గాయపడిన,అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న కార్యకర్తలకు ఆర్థిక సహాయం చేస్తూ తానున్నానంటూ భరోసా కల్పిస్తున్నారన్నారు.బి.కొత్తకోట నగర పంచాయతీ వార్డు అబ్జర్వర్లుగా నియమితులైన వారు స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైసీపీ విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు.అదేవిధంగా ఇప్పటినుండే ఒక ప్రణాళికను రూపొందించుకుని 2029లో తంబళ్లపల్లి ఎమ్మెల్యేగా మూడోసారి ద్వారకనాథ్ రెడ్డిని,ఏపీ ముఖ్యమంత్రి జగనన్నను రెండోసారి గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.

## అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

**- పాల్గొన్న టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి**



**వేంపల్లె మేజర్ న్యూస్:** మూడు రోజుల సంక్రాంతి పండుగలో తొలిరోజు భోగి సంబరాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వేంపల్లెలో సంక్రాంతి పండుగ వైభవం అంబరాన్ని అంటింది. బుధవారం ఊరురా సంక్రాంతి శోభ సంతరించుకుంది. వేంపల్లె మండల వ్యాప్తంగా అన్ని పల్లెల్లో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో వేంపల్లె మండల తెలుగుదేశం పార్టీ పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి పాల్గొని వివిధ సాంప్రదాయ కార్యక్రమాలను ప్రారంభించారు. ముందుగా టిడిపి నాయకులు ఆయనను శాలువ, పూలమాలతో ఘనంగా సత్కరించారు. అలాగే పండుగలు సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిబింబాలని, కుటుంబ సభ్యుల మధ్య ఆనందంగా జరుపుకోవాలని రఘునాథ్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఉపాధ్యక్షుడు వీరభద్ర, సీనియర్ నేతలు షబ్బీర్, దేవర్ల చంద్రశేఖర్ రెడ్డి(దిల్మాంగే), నాయకులు వేమాకుమార్, దక్కారమేష్, గంగరాజు, గంగాధర్ రెడ్డి, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వైద్య విద్యను అందకుండా చేస్తున్న కాళ కూటమి ప్రభుత్వం: సిపిఐ



**పీలేరు మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పబ్లిక్ ప్రైవేటు పార్టనర్ (పిపిపి) పేరుతో పేద మధ్యతరగతి వర్గాలకు వైద్య విద్యను అందకుండా చేసేందుకు ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు అప్పనంగా కట్టబెట్టేందుకు కంకణం కట్టుకుని 590,847 జీవోలను తీసుకువచ్చిందని సిపిఐ నియోజకవర్గపు కార్యదర్శి టియల్ వెంకటేష్ ఘాటుగా విమర్శించారు. భోగి పండుగను పురస్కరించుకొని బుధవారం ఉదయం ఐదు గంటలకు తిమ్మాపురం వడ్డీపల్లిలో సిపిఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి ఎల్ వెంకటేష్ ఆధ్వర్యంలో భోగిమంటలు వేసి అందులో 590,847 జీవో ప్రతులను దగ్ధం చేశారు. వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేయడం మానుకోవాలని,తక్షణం ప్రజా వ్యతిరేక జీవోలను రద్దు చేయాలని,పేద మధ్యతరగతి వర్గాల విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయడం మానుకోవాలని,పిపిపి విధానాన్ని రద్దు చేయాలని,ప్రభుత్వమే మెడికల్ కాలేజీలను నడపాలని,కూటమి ప్రభుత్వ మొండి వైఖరి మార్చుకోవాలన్నారు నూతన వైద్య కళాశాలలు ఏర్పాటు కోసం భూములు,భవనాల నిర్మాణం,వనరులు,మౌలిక సదుపాయాలతో పాటు సిబ్బందికి వేతనాలు కూడా ప్రభుత్వమే చెల్లించి కళాశాలల నిర్వహణను మాత్రం పిపిపి పేరుతో ప్రైవేటుకు అప్పగించడం ఎంతవరకు సబబో ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసేందుకు మొండిగా వ్యవహరించడం చూస్తుంటే ఇది "కూటమి ప్రభుత్వం" కాదని ఇది "కాళకూటమి ప్రభుత్వమని" ఘాటుగా విమర్శించారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని నాయకులు రామ్మోహన్ ,మురళి, మహిళలు పాల్గొన్నారు.

## భోగి పండుగ సందర్భంగా బహుమతిని అందజేసిన కొండపల్లి..!

**బద్వేల్ మేజర్ న్యూస్ :** బద్వేల్ పట్టణంలోని అమ్మవారి శాల వీధిలో సంక్రాంతి సంబరాల సందర్భంగా మహిళలు వేసిన ముగ్గురు ఆకట్టుకున్నాయని ఆర్యవైశ్య వర్గ సంఘం అధ్యక్షుడు కొండపల్లి చిన్న సుబ్బారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా మొదటి రోజు భోగి పండుగ పురస్కరించుకొని రంగవల్లి ద్వారా కళ్ళకు కట్టినట్టు పండగ విదేయ విధానాలను చూపురులను ఆకట్టుకునేలాఅమ్మవారిశాల వీధిలోని మహిళలు పోటాపోటీగా ఒకరిని మించి ఒకరు రంగవల్లిలు ఎంత అద్భుతంగా వేశారని వారు వేకువ జాము నుంచే ఎంతో కష్టపడి వేసిన రంగవల్లికలకు తను వంతు బాధ్యతగా రంగవల్లికలని పరిశీలించగా అమ్మవారి శాల వీధిలో ఉండే వేసిన రంగవల్లికలను ఎలకంటి సుబ్బరాయుడు వెంకటసుబ్బమ్మ గారి కుమార్తె ఎలకంటి సుభాషిని వేసిన రంగవల్లి బాగున్నందున ఆ అమ్మాయికి బహుమతి ఇచ్చినట్లు ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడుకొండపల్లి చిన్న సుబ్బారావు తెలిపారు. ముగ్గులలో పరిశీలించిన వారిలో రాష్ట్ర ఆర్యవైశ్య మహిళా మండలి ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి కోదండరామ స్వామి దేవస్థానం అధ్యక్షుడు పేర్ల జనార్ధన్ కళ్యాణి వర్తక సంగం సభ్యుడు వందవాసి రవణ ధనమ్మ తదితర మహిళలు పాల్గొన్నారు.





## దుంపలగట్టులో రెడ్యం సోదరుల ఆధ్వర్యంలో భోగిమంట



ఖాజీపేట మేజర్ న్యూస్ : కష్టాలను దహించే భోగి మంటలు, భోగాలను అందించే భోగి పళ్ళు, ధాన్యపు రాశులతో నిండిన ఇల్లు.. భోగభాగ్యాలతో ప్రతి ఇంట సుఖసంతోషాలు వెల్లి విరియాలని... ఆకాంక్షిస్తూ... కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని వేడుకున్నట్లు వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యశీ వెంకటసుబ్బారెడ్డి, వైయస్సార్ సిపి నేత, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ మాజీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి లు తెలిపారు. భోగి పండుగ సందర్భంగా బుధవారం తెల్లవారుజామున దుంపలగట్టు లో రెడ్యశీ సోదరుల ఆధ్వర్యంలో భోగిమంట వేశారు. ఈ సందర్భంగా రెడ్యశీ సోదరులు మాట్లాడుతూ భోగిమంటల్లో కూటమి ప్రభుత్వం తెచ్చిన కష్టాలు, బాధలన్నీ కాలిపోయి... తిరిగి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి కావాలని... దాంతో జన రంజక పాలన రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి నేతలు రెడ్యశీ నాగేశ్వర్ రెడ్డి, ఇండ్ల వెంకటరెడ్డి,రెడ్యశీ శ్రీకాంత్ రెడ్డి,రెడ్యశీ వెంకట సాయి ప్రత్యూష్ రెడ్డి, ఇండ్ల సిద్ధార్థ రెడ్డి, తుమ్మల రామకృష్ణారెడ్డి,రెడ్యశీ అభిలాష్ రెడ్డి, మునెల్లి సుబ్బరాయుడు, కడప గురు ప్రసాద్,మునెల్లి వెంకటసుబ్బయ్య,మునెల్లి వెంకటరమణ తో పాటు పెద్ద ఎత్తున వైయస్సార్ సిపి శ్రేణులు పాల్గొన్నారు. వారితోపాటు రెడ్యశీ మనుమళ్ళు కొని రెడ్డి విశ్వ సాయిశ్రీవాస్తవ రెడ్డి, కొని రెడ్డి గోవింద్ దైవిక్ రెడ్డి, మనుమరాళ్లు రియా, విన్యా పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు భరోసా ముఖ్యమంత్రి సహాయనిధి

**- 47 మంది లబ్దిదారులకు రూ.51 లక్షల చెక్కులు పంపిణీ - లబ్దిదారులు ఇంటికెళ్లి అందజేసిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా**

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : సంక్రాంతి పర్వదినం వేళ లబ్ధిదారుల ఇళ్లకు నేరుగా వెళ్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు.బుధవారం 47 మంది లబ్ధిదారులకు 51 లక్షల రూపాయల సియం సహాయనిధి చెక్కులను స్థానిక తెలుగుదేశం పార్టీ నేతలతో కలిసి చెక్కులను అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల పక్షపాతిగా కష్టకాలంలో అనారోగ్య రీత్యా ఖర్చు చేసిన నగదును తిరిగి బాధిత కుటుంబాలకు అందించి ఆదుకుంటున్నారన్నారు.దేశంలో ఏ ముఖ్యమంత్రి అందించలేని విధంగా చంద్రబాబు నాయుడు బాధిత కుటుంబాల కోసం పెద్దఎత్తున ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందించడం జరుగుతోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు నవీన్ చౌదరి,చిన్న మహేష్,సుబ్బరాజు,ఎస్ఎం రఫీ,అమ్మచెరువు మిట్ట వహీద్,మల్లికార్జున నాయుడు,రామిశెట్టి (కమలామరి) కృష్ణ,బిల్డర్ రామకృష్ణ,జె.వి.రమణ,రాయచోటి శశి కుమార్,యర్రబల్లి



వెంకటరమణారెడ్డి,కొత్తిండ్లు దొరస్వామి నాయుడు,కత్తి లక్ష్మన్న,మూడే విజయ్ కుమార్,జనసేన నాయకులు యుగంధర్,నాగమణి,సోనీ,ఆదిల్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ జీవో కాపీలను భోగిమంటల్లో వేసిన ఎంపీ



**పులివెందుల మేజర్‌న్యూస్ :** మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేస్తూ ప్రభుత్వం జీవో కాపీలను భోగిమంటల్లో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి వేశారు. భోగి సందర్భంగా పట్టణంలోని భాకరాపురంలో ఉన్న వైఎస్ అవినాష్ రెడ్డి నివాసం వద్ద ఘనంగా భోగి సంబరాలను జరుపుకున్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేస్తూ ప్రభుత్వము ఇచ్చిన జీవో కాపీలను భోగిమంటల్లో కాలిపోయే విధంగా వేయడం జరిగిందన్నారు. ఈ పండగ రోజైనా ఈ ప్రభుత్వానికి మంచి బుద్ధిని ఆ దేవుడు ప్రసాదించాలని అన్నారు. చంద్రబాబు ప్రభుత్వం ప్రజలకు అన్ని అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి రావడం జరిగిందన్నారు ఆయన చెప్పిన అబద్ధాలు అన్నింటిని భోగిమంటల్లో కలుపుతున్నామన్నారు. ఏడాది సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లాలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. జిల్లా ప్రజలందరికీ సంక్రాంతి కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు

### మాజీ ఇంఛార్జీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు చేతుల మీదుగా బహుమతులు ప్రధానం

**వేంపల్లె మేజర్‌న్యూస్:** సంక్రాంతి సంబరాల్లో భాగంగా ముగ్గుల పోటీల్లో విజేతలకు వేంపల్లె గ్రామ పంచాయతీ మాజీ ఇంఛార్జీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు బహుమతులను ప్రధానం చేశారు. బుధవారం స్థానిక శ్రీగౌరీదేవి ఆలయం వద్ద పెద్ద ఎత్తున మహిళలు ఈ పోటీల్లో పాల్గొన్నారు. అనంతరం న్యాయ నిర్ణేతలు విజేతలను ప్రకటించారు. మాజీ ఇంఛార్జీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు చేతుల మీదుగా మొదటి, ద్వితీయ, తృతీయ, నాల్గో బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగలు సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిరూపాలని, సంక్రాంతి సంబరాల్లో భాగంగా ముగ్గుల పోటీలను నిర్వహించి, తగిన బహుమతులు అందజేశామన్నారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో పండుగ వాతావరణం ద్వారా ఆనందాన్ని, ఆయురారోగ్యాలని ప్రసాదించాలని ఆ భగవంతున్ని కోరారు. అలాగే బలిజ సంఘం అధ్యక్షుడు కటిక చంద్రశేఖర్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా మాజీ ఇంఛార్జీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు సహకారంతో ఈ పోటీలు ఏర్పాటు చేసి, బహుమతులు అందజేయడం జరిగిందన్నారు. అనేక ఏళ్లుగా ఇక్కడ ఏ కార్యక్రమం జరిగిన రాచినేని శ్రీనివాసులు ముందుండి స్పాన్సర్షిప్ చేయడం సంతోషకరమన్నారు. అలాగే ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో బలిజ సంఘం అధ్యక్షుడు నంబూరు కుళాయప్ప, గౌరవాధ్యక్షుడు కొత్తూరు రెడ్డయ్య, కార్యవర్గ సభ్యులు బాలం నర్సయ్య, నల్లాగు నిత్యానంద, కొత్తూరు జగన్, సిద్దారెడ్డి, గాలిహరిప్రసాద్, ముత్యాల అంజి, ఆరుశేర్ల రాయుడు, ప్రసాద్, చెంద్రాయుడు, తిరుమలశెట్టి రవి, న్యాయ నిర్ణేతలు అలివేలమ్మ, ప్రవీణ, సౌజన్య, రత్న, నాయకులు కసిరెడ్డి ఆది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో శ్రీకృష్ణ గోదాదేవిల కళ్యాణం

**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలోని పురాతనమైనటు వంటి శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో భోగి పండుగన సందర్భంగా శ్రీకృష్ణ గోదాదేవిల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు రాజేష్ శర్మ నాగేంద్ర శర్మల ఆధ్వర్యంలో ఈ కళ్యాణాన్ని నిర్వహించారు. కళ్యాణంలో ఉపాధ్యాయులు శ్రీనివాసులు, లెక్చరర్ వెంకటరామిరెడ్డి దంపతులు ఉభయదారులుగా పాల్గొన్నారు. అంతకుముందు భోగి పండుగను పురస్కరించుకొని ఆలయంలో భోగి మంటలను ఈవో కె.వి.రమణ ఆధ్వర్యంలో ఉదయం వేయడం జరిగింది స్వామివారికి ప్రత్యేక అభిషేకం పూజలు నిర్వహించారు అనంతరం కళ్యాణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కళ్యాణ కార్యక్రమంలో శ్రీ రంగనాథ స్వామి శాశ్వత ఉభయ దారులు చల్లా వంశీయులు శ్రీ గోదామాత విగ్రహ దాతలు కట్టకింది పల్లె ఆదినారాయణ, భక్తవత్సలం నాయుడు చల్లా చంద్రశేఖర్ నాయుడు,అలాగే నూలు పూజ ఉత్సవ ఉభయ దారులు నారాయణ, అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ తిరుమల శెట్టి నాగేంద్రప్రసాద్ దంపతులు, శ్రీ రంగనాథ ట్రస్ట్ తరపున సీఈఓ అల్లం రంగనాయకులు రాయల్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి మహిళలు పెద్ద సంఖ్యలు హాజరయ్యారు. అనంతరం అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు..30 రోజులు పాటు గీతా పారాయణం గోదాదేవి పాశురాల ఆ లపన. శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో ధనుర్మాసాన్ని



పురస్కరించుకొని పట్టణానికి చెందినటువంటి రిటైర్డ్ లెక్చరర్ నాగమల్లారెడ్డి పార్వతి దంపతుల ఆధ్వర్యంలో వారి బృందం 30 రోజులపాటు భగవద్గీత పారాయణము, గోదాదేవి పాశురాల ఆలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం చివరి రోజు వారు ఈ కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు.

## రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జి ప్రారంభం



ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : స్థానిక రైల్వే స్టేషన్‌లో నూతనంగా నిర్మించిన ఫుట్ ఓవర్ బ్రిడ్జిని ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే అధికారులు ప్రారంభించారు. బుధవారం రైల్వే ఆఫీస్ సుపరెంటెండ్ మణికుమార్ రైల్వే స్టేషన్ మేనేజర్ సంపత్ కుమార్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా రైల్వే గేటు అటువైపు ఉన్న ప్రజలు అటు ఇటు నడిచేందుకు వీలుగా ఉంటుందని అన్నారు. వైఎస్ఆర్సీపి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మాడిశెట్టి శివకుమార్ రైల్వే అధికారులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మాడిశెట్టి శివకుమార్ రైల్వే గేటు అటువైపు ఉన్న ప్రజలు , ప్రయాణికులు అటు ఇటు నడిచేందుకు రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జి లేక ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి ఎంపి అవినాష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన గుర్తు చేశారు. నూతనంగా నిర్మించిన ఫుట్ ఓవర్ బ్రిడ్జి పనులన్నీ పూర్తయినప్పటికీ ప్రారంభానికి నోచుకోలేదు. ఈ విషయంపై ఎంపీ అవినాష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి చరవాణి ద్వారా రైల్వే డిఎం చంద్రశేఖర్ గుప్తాకు త్వరగా ప్రారంభించాలని కోరారు. స్పందించిన డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా బుధవారం ఫుట్ ఓవర్ బ్రిడ్జిని ప్రారంభించారు. దీంతో ప్రయాణికులు స్థానికులు రాకపోకలు సాగించారు. ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కృషి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆలీ, వైఎస్ఆర్సీపి జిల్లా యువజన కార్యదర్శి మహమ్మద్ గౌస్, వైఎస్ఆర్సీపి పక్కన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఆనంద్ రెడ్డి వైఎస్ఆర్సీపి నాయకులు సురేష్ , మహబూబ్ భాషా, ఈశ్వర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గొర్రె ఓబయ్య లతోపాటు స్థానికులు పాల్గొన్నారు.



మాజీ ఇంఛార్జీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు చేతుల మీదుగా నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ... శ్రీగౌరీదేవి బలిజ సంఘం అధ్యక్షులు నంబూరు కుళాయప్ప, కటిక చంద్ర శేఖర్, గౌరవాధ్యక్షుడు కొత్తూరు రెడ్డయ్య, కార్యవర్గ సభ్యులు గాలిహరిప్రసాద్, నాయకులు కసిరెడ్డి ఆది, ముత్యాల అంజి, కొత్తూరు జగన్, నాగేంద్ర, లోకేష్ తదితరులు పాల్గొన్నారు. - వేంపల్లి, మేజర్‌న్యూస్.

## నాయకులు, కార్యకర్తలతో ఎంపీ అవినాష్, ఎమ్మెల్సీ పిఆర్



**ముద్దనూరు మేజర్‌న్యూస్:** కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డిలు బుధవారం ముద్దనూరు మండలంలోని ముద్దనూరు, తిమ్మాపురం, గ్రామాలకు విచ్చేసి ఇక్కడి వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి మాట్లాడటం జరిగిందని ముద్దనూరు మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా తిమ్మాపురం గ్రామంలోని వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి నివాస గృహం వద్ద పలువురు వైస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మాట్లాడడం జరిగిందని ముద్దనూరు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి వివరించారు. కార్యక్రమంలో ఎస్ఇసి మెంబర్ గిరిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు

## కోడిపందేలు, పేకాట నిర్వహిస్తే కఠిన చర్యలు

### ఎస్సై నాగ కీర్తన



**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండల ప్రజలకు ఎస్ఐ నాగ కీర్తన సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా సాంప్రదాయబద్ధంగా సంక్రాంతి పండుగను జరుపుకోవాలన్నారు ప్రజలందరూ ఆయురారోగ్యాలను కలిగి సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు మన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతి ఒక్కరూ కాపాడాలన్నారు అట్లూరు మండలంలోని 12 గ్రామపంచాయతీల లో ఎక్కడైనా కోడిపందేలు, పేకాట, మట్కా వంటి అసాంఘిక కార్యకలాపాలను ఎవరైనా నిర్వహించినా ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహించినా కూడా కఠిన చర్యలు తీసుకుంటామని అట్లూరు మండల ఎస్సై నాగ కీర్తన తెలిపారు

## టిడిపి లోకి వైసిపి నాయకులు

**కడప రూరల్, మేజర్‌న్యూస్:** కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి సమక్షంలో వైసిపి జిల్లా ప్రచార కమిటీ మాజీ అధ్యక్షులు నాగేందర్ రెడ్డి ఆయన కుటుంబ సభ్యులు, అనుచరులతో కలిసి బుధవారం టిడిపిలోకి చేరారు. వారికి టిడిపి కండువా కప్పి సాధనంగా పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపి తీర్థం పుచ్చుకున్న వారు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్న నాయకత్వంపై నమ్మకంతోనే పార్టీలోకి చేరడం జరిగిందని చెప్పారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని, కడప అభివృద్ధిలో భాగ్యస్వాములను చేస్తామని శ్రీనివాసరెడ్డి వారికి హామీ ఇచ్చారు.



## తెలుగుదేశం పార్టీకి వీరవిధేయుడు కమ్మల రఘునాథ్

**- ఆ పార్టీ నాయకుల సమక్షంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు**



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీకి కమ్మల రఘునాథ్ వీరవిధేయుడని పలువురు టిడిపి నాయకులు,కార్యకర్తలు పేర్కొన్నారు.చంద్రకాలనీలోని రఘునాథ్ స్వగృహం నందు బుధవారం ఆయన పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ వేడుకలకు ఐటిడిపి నియోజకవర్గం అధ్యక్షులు కాశీ శ్రీరామ్ వాల్మీకి,రాష్ట్ర నాయిబ్రాహ్మణ సాధికార సమితి సభ్యులు మంగళ ప్రభాకర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం రెడ్డి,తెలుగు యువత నాయకులు మల్లెం ప్రకాష్ నాయుడు,మైనారిటీ నాయకులు షేక్ సికిందర్ బాషా,పసుపులేటి శ్రీనివాసులు తదితరులు హాజరయ్యారు.ఇందులో భాగంగా కేక్ కట్ చేసి,శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి రఘునాథ్ అహర్నిశలు శ్రమిస్తూ తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నారన్నారు.పార్టీ అంటే ఆయనకు అంతులేని అభిమానమన్నారు.పార్టీ విజయానికి కష్టపడి పనిచేసి,నియోజకవర్గంలో పార్టీ పటిష్టతకు నిర్విరామ కృషి చేస్తున్నారని కొనియాడారు.పార్టీ అభ్యున్నతి,కార్యకర్తల శ్రేయస్సు కోసం పనిచేసే కమ్మల రఘునాథ్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

## ఇంటింటా భోగ భాగ్యాల భోగి

**ముంగిట రంగవల్లులు బంధుమిత్రులతో సంక్రాంతి సందడి**



చిట్వేలి మేజర్ న్యూస్ : ఇంటింటా భోగభాగ్యాలు భోగి మంటలు బంధువులతో సంక్రాంతి సందడి చిట్వేలి మండల వ్యాప్తంగా పచ్చని పల్లెల్లో సాఫ్ట్వేర్ల సందడి మొదలైంది. బంధువులతో కొత్త అల్లుళ్లతో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. బుధవారం, భాగ్యాలను ప్రసాదించే భోగి పండుగ అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. మూడు రోజులపాటు కొత్త అల్లుళ్లతో బంధుమిత్రులతో ఎక్కడనో వృత్తి నిర్వహిస్తూ పట్టణాల నుండి పల్లెలకు చేరుకున్న సంక్రాంతి సందడి. ప్రత్యేకంగా భోగి రోజు ఇంటిలోని పాత సామాన్లను భోగిమంటలో వేసి భోగభాగ్యాలను ప్రసాదించాలని భోగి చితిమంటల చుట్టూ తిరుగుతూ సంబరాన్ని జరుపుకున్నారు. సంక్రాంతి అంటే రైతులకు ముఖ్యంగా ధాన్యాలు ఇంటికి చేరి పాడిపంటలతో సంతోషంగా జరుపుకునే సంక్రాంతి రైతులకు ముఖ్యంగా పండుగని చెప్పుకోవచ్చు కానీ ఈ ఏడాది గత ఏడాదిని దృష్టిలో పెట్టుకుని రైతన్న ఆనందాన్ని ఆస్వాదించలేక వ్యవసాయంపై మక్కువ చూపిన రైతు సంక్రాంతి సంబరాలకు మండలంలో రైతులు దూరంగా ఉన్నారని చెప్పుకోవచ్చు. దీనికి కారణం అరటి, బొప్పాయి, మామిడి, నిమ్మ, పలు రకాల వెలిపంటలు వేసిన రైతు నష్టాల ఊబిలో పడ్డాడు సరదాగా సంక్రాంతి జరుపుకుంటాం అనుకుంటున్నా రైతన్నల కుటుంబాలలో సాగు చేసే పంటలు వారి కళ్ళల్లో కనపడుతున్నాయి. ఈ నేపథ్యంలో మండల వ్యాప్తంగా కాస్త రైతులు పండుగ వాతావరణం తగ్గించుకోవడంతో పాటు వ్యవసాయంపై దృష్టి పెట్టారు. అలాగే పల్లెల నుండి పట్టణాలకు వెళ్లే సాఫ్ట్వేర్ల సందడి అంతంతమాత్రంగానే ఉంది. దీనికి పలు రకాల కారణాలు లేకపోలేదు. సాఫ్ట్వేర్ రంగంలో ఉన్న యువకులు సాఫ్ట్వేర్ వృత్తి నిర్వహిస్తున్న వారు ఈ ఏడాది కాస్త ఆందోళన చెందే పరిస్థితి కూడా ఏర్పడింది. ఇది ఇలా ఉండగా ప్రతి ఇంట పండుగ వాతావరణం కాస్త తగ్గిందనే చెప్పుకుంటున్నారు. సంక్రాంతి వస్తుందంటే ప్రతి ఇంట్లో సంతోషాన్ని నింపాలన్న ఆలోచన కుటుంబంలో ఉంటుంది. చిట్వేలి మండలం వ్యవసాయదార ప్రాంతంగా ప్రసిద్ధి చెందిన ప్రాంతం ఈ తరుణంలో రకరకాల వత్తుళ్లకు గురి అయిన అవుతున్న రైతన్నలు పండుగ వాతావరణం రైతుల్లో కనబడలేదు. ప్రవేట్ పాఠశాలల్లో ముందస్తుగానే సంక్రాంతి సంబరాలు అంబరాన్ అంటే ఇలా నిర్వహించారు. మండల వ్యాప్తంగా ఉన్న 21 గ్రామపంచాయతీల్లోనూ సంక్రాంతి శోభ కాస్త తగ్గిందనే చెప్పుకుంటున్నారు. ఈ ఏడాదైనా భోగభాగ్యాలు ప్రసాదించే భోగి రైతుల కళ్ళల్లో ఆనందాన్ని నింపాలని చిట్వేలి మండల ప్రజలు కోరుకుంటున్నారు.

# మకర సంక్రాంతి - పంటల పండుగ... నేడు సంక్రాంతి పండుగ

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: మకర సంక్రాంతి యొక్క ప్రాముఖ్యత ఏమిటంటే ఈ రోజు 'గ్రహ రాశి'లో, అంటే సూర్యుడి చుట్టూ భూమి తిరిగే కక్ష్యలో ఒక ముఖ్యమైన కదలిక, అంటే మార్పు ఉంటుంది. ఈ మార్పు మనం ఈ గ్రహాన్ని అనుభూతి చెందే విధానంలో ఒక కొత్త మార్పుని తీసుకువస్తుంది. ఒక సంవత్సరంలో ఎన్నో సంక్రాంతులు ఉంటాయి; వీటిలోని రెండు ముఖ్యమైనవి. వాటిలో ఒకటి మకర సంక్రాంతి, రెండవది దీనికి సరిగ్గా ఆరు నెలల కాలంలో, వేసవి కాలపు ఆయనం తర్వాత వచ్చే కర్క సంక్రాంతి. ఈ రెంటి మధ్యా చాలా సంక్రాంతులు ఉన్నాయి -- రాశి మారిన ప్రతిసారి దాన్ని సంక్రాంతి అనే అంటారు. ఎందుకంటే అది గ్రహగమనంలో మార్పుని సూచిస్తుంది. ఈ మార్పు కారణంగానే మన జీవితాల పాలన, పోషణలు జరుగుతున్నాయని అర్థం చేసుకోవాలని సంక్రాంతి తెలియజేస్తుంది. ఈ కదలిక లేదా మార్పు ఆగిపోతే 'మనం' అనేది కూడా ఆగిపోతుంది. 22డిసెంబరు రోజున శీతకాలపు ఆయనం వచ్చింది, అంటే సూర్యుని పరంగా చూస్తే ఈ గ్రహం యొక్క వంపు గరిష్టస్థాయికి చేరింది. ఈ రోజు నుంచి ఉత్తర గమనం చాలా బలంగా ఉంటుంది. భూమి మీద అన్నీ మారటం మొదలు పెడతాయి. మకర సంక్రాంతి నుంచి శీతాకాలం కొద్ది కొద్దిగా తగ్గుముఖం పడుతుంది.

పంటల పండుగ సంక్రాంతి!

మకర సంక్రాంతి 'పంటకోతల లేదా పంట నూర్పిడుల' పండుగగా కూడా పిలువబడుతుంది. ఎందుకంటే ఈ సమయానికల్లా పంట నూర్పిడులు అయిపోయి, ప్రజలు పెద్ద ఉత్సవాలు జరుపుకుంటారు. ఈ రోజున, పంటలలో వారికి సహాయపడిన వారికి కృతజ్ఞత తెలుపుతారు. పంటలలో పశువులు చాలా పెద్ద పాత్ర పోషిస్తాయి. అందువల్ల పండుగ తరువాతి రోజు వాటి కోసమే, అదే 'కనుమ' పండుగ అని పిలువబడుతుంది. మొదటి రోజు భూమికి, రెండొవ రోజు మనకు, మూడవ రోజు పాడి పశువులకు. అవి మనకంటే ఉన్నత స్థాయిలో ఉంచబడ్డాయి. ఎందుకంటే వాటివల్లే మనం జీవిస్తూ ఉన్నాము, మన వల్ల అవి జీవిస్తూ లేవు. మనము ఇక్కడ లేకపోతే అవన్నీ స్వతంత్రంగా, సంతోషంగా ఉంటాయి. కానీ అవి లేకపోతే మనము జీవించలేము. ఈ పండుగలనేవి మన వర్తమాన, భవిష్యత్తులను స్పృహతో మలచుకోవాలి అనే దాన్ని గుర్తుచేస్తాయి. ఇప్పుడు మనం గత సంవత్సరపు పంటను కోసుకున్నాము. తరువాత పంటను సృష్టించడానికి కావలిసిన ప్రణాళికను స్పృహతో, జంతువులను కూడా పరిగణనలోకి తీసుకుని సిద్ధం చేయాలి. అందువల్ల ఈ మకర సంక్రాంతి పండుగ 'పంటల పండుగ' అయ్యింది. కానీ దీనికి ఖగోళ పరమైన, ఆధ్యాత్మిక పరమైన అర్థాలు కూడా ఉన్నాయి. ఒక నిర్దిష్ట యోగ ప్రక్రియ నుంచి ఈ పండగ ఆవిర్భవించింది, కానీ సాధారణ ప్రజలు వారికి అనువైన పద్ధతుల్లో దీనిని జరుపుకుంటున్నారు. యోగులు కొత్తగా, నూతనోత్తేజంతో తమ ఆధ్యాత్మిక ప్రక్రియను కొనసాగించడానికి ఈ సమయం చాలా ముఖ్యమైనది. అలాగే సంసారిక జీవనంలో ఉన్నవారు కూడా తాము అనుకున్నవి సాధించడానికి ఒక సరికొత్త ప్రయత్నం చేస్తారు. భూమి సూర్యుని చుట్టూ 27 నక్షత్రాల లేదా 108పాదాల పరిభ్రమణ పూర్తిచేసి, కొత్త ఆవృతాన్ని మొదలు పెట్టటాన్ని ఈ సంక్రాంతి తెలియజేస్తుంది. 'మనం' అనేదంతా ఈ గ్రహన్నుంచి తీసుకున్నదేనని మనం గుర్తుచేసుకునే రోజు ఇది. ప్రపంచంలో అందరూ ఇవ్వటం గురించి మాట్లాడడం నేను చూస్తున్నాను. వారు ఎక్కడ నుంచి తెచ్చి ఇస్తారో నాకు తెలియదు. మీరు కేవలం తీసుకోగలరు -- సౌమ్యంగా లేక దౌర్జన్యంగా తీసుకుంటారు. మీరు మీ సొంత ఆస్తిపాస్తులతో ఎక్కడి నుంచైనా వచ్చారా? ఇవ్వటానికి మీ దగ్గర ఏముంది? మీరు కేవలం తీసుకోగలరు. అన్నీ మీకు అందించబడ్డాయి. విజ్ఞతతో తీసుకోండి, మీరు చేయాల్సింది అదే. ఈ



సంక్రాంతి రోజున ఈ విషయాన్ని మనం గుర్తుచేసుకోవాలి.

మార్పుతెచ్చే పండుగ సంక్రాంతి

మకర సంక్రాంతి అనేది భారతదేశంలో చాలా ముఖ్యమైన పండుగ. సంక్రాంతికి మూలపదమైన 'శంకర' అనే పదం యొక్క అర్థం "కదలిక". ప్రాణం అంటే కదలికే. గ్రహం కదులుతుంది కనుకే ఇది ప్రాణాన్ని పుట్టిస్తుంది. గ్రహచలనం లేకుండా ఉంటే దానికి ప్రాణాన్ని ఇచ్చే సామర్థ్యం ఉండదు. అందువల్ల ఈ కదలికలో అన్ని జీవులకూ పాత్ర ఉంది. మరి ఈ కదలిక అనేది ఒకటి ఉంటే, అది ఏదో ఒక నిశ్చలత్వం ఒడిలోనే జరుగగలదు. తమ జీవితంలోని నిశ్చలత్వాన్ని తాకలేని వారు– అంటే బాహ్యంగా, అంతర్గతంగా నిశ్చలత్వం తెలియని, చవిచూడని వారు – ఈ కదలికలో ఎక్కడో పడిపోతారు. ఈ కదలికను గుర్తుచేసుకుంటూ, కదలికే ఉత్సవం, కదలికే జీవితం, కదలికే జీవన ప్రక్రియ, కదలికే జీవితపు ఆద్యంతం అని తెలుసుకునే పండుగే మకర సంక్రాంతి. అదే సమయంలో, 'శంకర' అనే పదం వెనుక ఉన్నవాడు, శివుడు. ఆయన నిశ్చలుడు. నిశ్చలతత్వమే ఈ కదలికకు మూలం. అన్ని గ్రహాలు తిరుగుతున్నా, వాటి పరంగా చూస్తే అతి ముఖ్యుడైన సూర్యడు తిరగటం లేదు. సూర్యుడు కూడా అలా కదిలితే మనము ఇబ్బందుల్లో పడతాము. అతడు అక్కడే కదలకుండా ఉంటాడు. అందువల్లనే మిగిలిన వాటి గమనం జరుగుతుంది. కానీ అతని నిశ్చలతత్వం కూడా సాపేక్షమైనది. ఎందుకంటే ఈ మొత్తం సౌరమండలం కదులుతూ ఉంది, మొత్తం పాలపుంత కదులుతూ ఉంది. కాని వీట్టనిటినీ పట్టి ఉంచే ఆకాశము సంపూర్ణ నిశ్చలమైనది. ఒక మనిషి తనలోని ఈ నిశ్చలత్వాన్ని తాకటానికి తగినంత ప్రయత్నం చేసినప్పుడు మాత్రమే, ఈ కదలిక యొక్క ఆనందాన్ని తెలుసుకోగలడు. లేకపోతే అందరూ ఈ జీవితంలోని కదలికను చూసి భయపడేవారే. వారి జీవితంలో వచ్చే ప్రతి చిన్న మార్పుకు, అంటే కదలికకు వారు బాధపడతారు. ఈ రోజుల్లో, మన అనుకునే ఈ ఆధునిక జీవితంలో పరిస్థితి ఇలానే ఉంది -- ఏ మార్పు వచ్చినా, మనం బాధపడడమే జరుగుతుంది. బాల్యమంతా ఆందోళన, యవ్వనమంతా పెద్ద అవస్థ, నడివయస్సు భరించలేనిది, వృద్ధాప్యం అంటే భయం, మరి మరణమంటే ఒక పండుగా?-- కానే కాదు! అదొక భీతి. జీవితంలోని ప్రతీ దశ ఒక ఇబ్బందే. ఈ జీవితపు స్వభావమే కదలికని అర్థం చేసుకోలేని వారికే కదలికతో, అంటే మార్పుతో ఇబ్బంది. మీరు ఈ కదలికని ఆనందించగలిగేది మీరు నిశ్చలంగా ఉన్నప్పుడే. మీకు నిశ్చలత్వం అంటే ఏమిటో తెలిస్తే, అప్పుడు కదలిక అనేది ఆహ్లాదభరితం అవుతుంది. మీకు నిశ్చలత్వం అంటే ఏమిటో తెలియకపోతే, కదలిక అనేది నిశ్చేష్టతకు కారణమవుతుంది మార్పును, అంటే కదలికను పండుగగా జరుపుకోవటం మీరు మీ నిశ్చలతత్వాన్ని చవిచూసినప్పుడు మాత్రమే వీలవుతుంది అని గుర్తుచేసుకోవటమే ఈ మకర సంక్రాతి యొక్క ప్రాముఖ్యత.

## విన్ ఫిట్‌నెస్ స్టూడియో జిమ్ ఘన ప్రారంభోత్సవం



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: స్థానిక గాంధీ రోడ్డులోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ పై అంతస్తులో ఏర్పాటు చేసిన విన్ ఫిట్‌నెస్ స్టూడియో జిమ్ ను బుధవారం అభ్యాస్ జూనియర్ కాలేజ్ చైర్మన్ వీర ప్రతాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఏపీ ఎస్పీడీసీఎల్ అధ్యక్షుడు పివి మురలీమోహన్ హాజరయ్యారు. అలాగే ఫిట్‌నెస్ మరియు క్రీడా రంగాలకు చెందిన ప్రముఖులు ఆర్నాల్డ్ (ఆర్నాల్డ్ జిమ్ ఫౌండర్), న్యామతుల్లా (న్యామతుల్లా జిమ్ ఫౌండర్), బాబు మాస్టర్ (డైమండ్ జిమ్), ఖాదర్ మాస్టర్ (రెజ్లర్), సైఫ్ ఈ కార్యక్రమాన్ని ఘనంగా అలంకరించారు. విన్ ఫిట్నెస్ స్టూడియో ఫౌండర్ కమల్, దేవేంద్ర, సాయి కిరణ్, విన్ ఫిట్‌నెస్ స్టూడియో, ఆధునిక పరికరాలు మరియు నిపుణుల మార్గ దర్శకత్వంతో యువతకు, ప్రజలకు నాణ్యమైన ఫిట్‌నెస్ శిక్షణ అందించడమే లక్ష్యంగా ప్రారంభించామని తెలిపారు.

## పిటిఎం మండలంలో భోగి పండుగ సంబరాలు..

పెద్ద తిప్ప సముద్రం మేజర్ న్యూస్ : పెద్దతిప్ప సముద్రం మండలంలో బుధవారం భోగి పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. భోగి పండుగ సందర్భంగా మహిళలు తెల్లవారి జామున నిద్రలేచి భక్తిశ్రద్ధలతో చన్నీటి స్నానాలు ఆచరించి తమ ఇండ్లు ముందు వివిధ రంగులతో అందమైన ముగ్గులు వేసి పూజ చేసి కొబ్బరికాయ కొట్టి కర్పూరం వెలిగించి భోగి మంటలు వెలిగించి దాని చుట్టూ తిరుగుతూ ప్రజలు సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రం పిటియం తోపాటు కందుకూరు.మల్లెల.బూచి పల్లి.సంపతి కోట కట్నగల్లు.పులి కల్లు.మద్దయ్య గారి పల్లి.. అంకిరెడ్డిపల్లి టి.సదుం చెన్నరాయనపల్లి బూర్లపల్లి. పోతుపేట.మడుమూరు దేవప్పకోట. నవాబు కోట.తుమ్మరకుంట. రంగసముద్రం. రాపూరి వాండ్లపల్లి. కమ్మ చెరువు వివిధ గ్రామాలలో ప్రజలు బుధవారం భోగి మంటలతో తమ తమ జీవితాల్లో చీకటిని తొలగించి సరికొత్త కాంతులు నింపాలని ఆ దేవున్ని వేడుకుంటూ ఒకరినొకరు శుభాకాంక్షలను తెలుపుకున్నారు.



## భోగిమంటల సెగలు, భోగి పండ్ల హోరుతో ఘనంగా భోగి పర్వదినం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** సంక్రాంతి పర్వదినంలో తొలి రోజు భోగి పండుగ సందర్భంగా ప్రొద్దుటూరు లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని చాలా ప్రాంతాల్లో ప్రజలు, యువకులు భోగి మంటలు వేసి సంక్రాంతి పర్వదినం మొదలుపెట్టారు. అనంతరం పలు చోట్ల చిన్నపిల్లలకు భోగి పండ్లు పోశారు. చిన్నా పెద్దా అంతా ఆనందంగా గడిపారు. పాతకు స్వస్తి చెప్పి నూతనత్వానికి స్వాగతం పలుకుతూ భోగి మంటలలో పనికిరాని బట్టలు, వస్తువులను వేసి పీడలను, అరిష్టాలను తొలగించుకుంటారు. తెల్లవారక ముందే భోగి మంటలతో మొదలుకుని కుటుంబంలో ఆనంద కోలాహలం ప్రారంభం అవుతుంది. మనలో ఉన్న బద్ధకాన్ని, అశ్రద్ధను, మనసులో ఉన్న చెడు తలంపులను ఈ భోగి మంటలలో వేసి ఈ రోజు నుంచి కొత్త సంతోషం, ఆప్యాయతలతో కూడుకుని ఉన్న జీవితాన్ని ప్రారంభించే పండుగ భోగి.

## కన్నుల పండువగా గోదాదేవి శ్రీకృష్ణుని కళ్యాణం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** భోగి పండుగ సందర్భంగా బుధవారం ధనుర్మాసం చివరిలర నిర్వహించే గోదా దేవి శ్రీకృష్ణుని కళ్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని బొల్లవరం శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో, హోమస్పేట లోని పాండురంగ స్వామి వారి ఆలయంలో, రామాలయంలో, పాత మార్కెట్ రతనాల వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో, శ్రీకృష్ణాలయంలో గోదాదేవి రంగనాథ స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా ఆలయ మూలవిరాట్టులకు సుప్రభాత సేవ, పంచామృత అభిషేకములు, పూల అలంకార సేవ, పూజా కార్యక్రమములు, సహస్ర నామార్చన, మహా నైవేద్యం, మహా మంగళ హారతి, తీర్ధప్రసాద వినియోగం నిర్వహించారు. అనంతరం బొల్లవరం ఆలయంలో ఉదయం 9 గంటలకు అన్నమాచార్య సంకీర్తనలు కోలాట కార్యక్రమం ఏర్పాటు చేశారు. అన్ని ఆలయాలలో ఉదయం 10-30 గంటల తరువాత అభిజిత్ లగ్నంలో గోధాక్రిష్ణ స్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని కళ్యాణోత్సవం తిలకించారు. నిర్వాహకులు పాల్గొన్న భక్తాదులకు తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు.

## విదేశీ బీమా కంపెనీల చట్టం ప్రతులను భోగిమంటల్లో దగ్ధం చేసిన ఇన్సూరెన్స్ ఉద్యోగులు

**విదేశీ బీమా కంపెనీలు వద్దు - ఎల్ఐసి నే ముద్దు**
**ఎల్ఐసి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి రఘునాథ రెడ్డి**



**కడప సిటీ మేజర్‌న్యూస్:** 2025 డిసెంబర్ 17న భారత పార్లమెంటు ఆమోదించిన ఇన్సూరెన్స్ చట్టాల సవరణ బిల్లు దేశంలోకి విదేశీ కంపెనీల ప్రవేశానికి రెడ్ కార్పెట్ పరచిందని, దీనికి వ్యతిరేకంగా తమ పోరాటం కొనసాగుతుందని ఎల్ఐసి ఉద్యోగుల సంఘం కడప డివిజన్ ప్రధాన కార్యదర్శి రఘునాథరెడ్డి స్పష్టం చేశారు. ఎల్ఐసి ని మరింతగా ప్రజలకు చేరువ చేసేందుకు భోగి మంటల సాక్షిగా ప్రతిన పూనుతున్నామని అన్నారు. స్థానిక ఎల్ఐసి డివిజనల్ కార్యాలయం సమీపంలో యూనియన్ కార్యకర్తలు ఇన్సూరెన్స్ చట్టాల సవరణ బిల్లు 2025 ప్రతులను డివిజన్ అధ్యక్షుడు అవధానం శ్రీనివాస్ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంటు లో బిల్లు దుష్పరిణామాలపై సరైన చర్చ జరగలేదని అన్నారు. జాయింట్ పార్లమెంటరీ కమిటీ కి బిల్లును నివేదించాలని పార్లమెంట్ లో ప్రతిపక్షాలు కోరినా ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు. విదేశీ కంపెనీలకు వ్యతిరేకంగా, ఎల్ఐసి ని బలోపేతం చేయడానికి తమ ప్రచారము, కార్యాచరణ, పోరాటము కొనసాగుతాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు అక్బర్ బాషా, వారిజాతమ్మ, అమీనా పర్వీన్, రత్నకిషోర్, ఖాన్, వసుప్రద, శశికళ, శ్రీవాణి, లీలాలక్ష్మి, హనుమ, కుమార్, సాదక్ వల్లీ, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కాగ్ నివేదికతో 'మహా కుంభకోణం' రట్టు

**కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అలీ ఖాన్**



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** ప్రధాని నరేంద్ర మోడీ రూ. 36. 65 లక్షల కోట్లను దిగమింగినట్లు కాగ్ నివేదిక గుట్టురట్టు చేయడంతో ఈ మహా కుంభకోణం బహిర్గతమైనట్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ఆరోపించారు. కడపలోని తన కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2024 - 25 వ సంవత్సరం కేంద్ర బడ్జెట్ లో చూపిన రూ. 48.21 లక్షల కోట్ల రూపాయల అంచనా వ్యయం నిధులలో రూ. 36.65 లక్షల కోట్ల కు సంబంధించిన లెక్కలు కేంద్ర ప్రభుత్వం చూపలేదని తన నివేదికలో కాగ్ ఎండగట్టినట్లు విమర్శించారు. దేశ చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా ప్రధాని నరేంద్ర మోడీ లక్షల కోట్లను స్వాహా చేసినట్లు కాగ్ నివేదిక స్పష్టం చేసిందని ఆందోళన వ్యక్తం చేశారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టు కు రూ. 10 లక్షల కోట్లు కేటాయించగా కేవలం ఒక శాతం పని మాత్రమే జరిగినట్లు కాగ్ తెలిపిందన్నారు. పార్లమెంటరీ కమిటీ రిపోర్టు ఆధారంగా దేశంలో మరుగుదొడ్ల నిర్మాణం 40 శాతం చేపట్టి వాటిని మధ్యలోనే నిలిపివేశారని ఆరోపించినట్లు పేర్కొన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం కింద పూర్తి స్థాయిలో నిధులను ప్రధాని నరేంద్ర మోడీ దిగమింగాడని దుయ్యబట్టారు. ఈ విధంగా కేంద్ర బడ్జెట్ లోని నిధులను పూర్తిగా దిగమింగి న ప్రధానిగా నరేంద్ర మోడీ అవినీతి సామ్రాట్ గా మిగిలిపోయాడన్నారు. కాంగ్రెస్ పార్టీపై అసత్య ఆరోపణలు చేస్తున్న నరేంద్ర మోడీ, అమిత్ షా దేశాన్ని పూర్తిగా గుల్ల చేశారని ధ్వజమెత్తారు. ఇదివరకే లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ దేశ ఆర్థిక వ్యవస్థ నశించి పోయినట్లు చెప్పారన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా దేశ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా పతనమైనట్లు ఆరోపించాడన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రజలు ఉపాధి లేక నిరుద్యోగం తాండవిస్తూ బతకడానికి ఆరాటాలు పడుతున్నారన్నారు. దేశం విధ్వంసం లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి కూడా పూర్తిగా బాధ్యులేనని విమర్శించారు. కేంద్రానికి బేషరతుగా మద్దతునిస్తున్న ఈ పార్టీలు ప్రజల ముందు దోషులేనన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను కొల్లగొడుతున్న ప్రధాని నరేంద్ర మోడీ పూర్తిగా విఫలమయ్యాడని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మయానా రహమతుల్లా ఖాన్ ఆరోపించారు. నరేంద్ర మోడీకి పరిపాలించే అర్హత లేదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమల్ బాషా, కాంగ్రెస్ పార్టీ నాయకుడు హమీద్ పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పట్రా కులస్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు

**ఆంధ్రప్రదేశ్ పట్రా ప్రగతి మరియు సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా సునీల్ కుమార్**



**వేముల, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తం గా ఉన్నటువంటి ప్రతి పట్రా కులస్థులకు అలాగే వైకాపా అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి,యువ నాయకులు కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆంధ్ర ప్రదేశ్ పట్రా ప్రగతి మరియు సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, వైఎస్ఆర్సీపీ కడప జిల్లా యువజన విభాగం కార్యనిర్వహాక సభ్యులు,మేఘ కంపెనీ కడప జిల్లా మేనేజర్ చల్లా సునీల్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ పట్రా ప్రగతి మరియు సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, వైఎస్ఆర్సీపీ కడప జిల్లా యువజన విభాగం కార్యనిర్వహాక సభ్యులు,మేఘ కంపెనీ కడప జిల్లా మేనేజర్ చల్లా సునీల్ కుమార్ మాట్లాడుతూ పట్రా సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ,అధ్యక్షులు ,అలాగే రాష్ట్ర సంఘం నాయకులకు,వివిధ జిల్లా సంఘాల నాయకులకు అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి అతి పెద్ద పట్రా కులస్థులకు బంధువులకు ప్రతి ఒక్కరికీ పేరు పేరున సంక్రాంతి శుభాకాంక్షలు అని,సంక్రాంతి అంటేనే అచ్చ తెలుగు పండుగని,గ్రామానికి నూతన శోభను తెచ్చే పర్వదినమని, మన సంస్కృతి, సంప్రుదాయాలను ప్రతిబింబించే రోజని అన్నారు. అంతేకాక, పల్లెల పండుగ, రైతుల పండుగ అని,మన పాడిపంటల పండుగ, ప్రజలు తమ స్వగ్రామాలకు వెళ్లి, తమ కుటుంబ, సాంస్కృతిక మూలాలకు విలుముఇచ్చే పెద్ద పండుగని, అలాగే మకర సంక్రాంతి కాంతులతో ప్రతీ ఇల్లు సతోషం సౌభాగ్యాలతో శోభాయమానంగా వెలుగొందాలని రాష్ట్ర పట్రా సంక్షేమ సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ,వైఎస్ఆర్సీపీ కడప జిల్లా యు వజన విభాగం కార్యనిర్వహాక సభ్యులు, మేఘ కంపెనీ కడప జిల్లా మేనేజర్ చల్లా సునీల్ కుమార్ ఆకాంక్షించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రతి పట్రా కులస్థులకు పట్రా కుటుంబ సభ్యులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అంతే కాకుండా కడప జిల్లా లోని రైతు సోదరులకు, వైఎస్ఆర్సీపీ నాయకులు కు కార్యకర్తలకు అందరికి సంక్రాంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

## సాయిరాజేశ్వరి కాలనీలో ఘనంగా భోగి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీ సాయిరాజేశ్వరి కాలనీలో ఎప్పటిలానే ముచ్చటగా మూడురోజుల పాటు నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాల్లో భాగంగా బుధవారం తెల్లవారు జామున కాలనీవాసులందరూ కలిసి భోగి మంట వేసి దక్షిణాయణంలో ఎదురైన కష్టాలు, బాధలు, చెడు అలవాట్లను అగ్నిదేవుడికి సమర్పించి రాబోయే ఉత్తరాయణంలో సుఖసంతోషాలతో, సానుకూల శక్తితో ముందుకు సాగాలని కోరుకుంటూ సాంప్రదాయ నృత్యాలతో ఈ భోగి మంటల వేడుక జరుపుకుని సంక్రాంతి పండుగకు స్వాగతం పలుకుతూ చిన్నారులకు రేగుపండ్లతో బోడిగలు వేసి, అందమైన రంగవల్లులతో ముత్యాలముగ్గుల పోటీలు నిర్వహించి, చదరంగం లాంటి ఆటలు, పాటలు, నృత్యాలు, సంగీతంతో వినోదాత్మకమైన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించి అందరికీ అల్పాహారం అందించారు.

# 19 న వేమన జయంతి వేడుకలు

కడప టౌన్, మేజర్‌న్యూస్ : విశ్వ కవి, ప్రజాకవి వేమన జయంతి వేడుకలను 2026 జనవరి 19వ తేదీ ఉదయం 10 గంటలకు కడప రెడ్డి సేవా సమితి సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు కార్యక్రమ సమన్వయ కర్త,వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి తెలిపారు. రెడ్డి సేవా సమితి ప్రధాన కార్యదర్శి లెక్కల కొండారెడ్డి అధ్యక్షత జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్, విశిష్ట అతిథులుగా డాక్టర్ వైయస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైనార్ట్స్ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బి జయరామిరెడ్డి, అనంతపురం శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ఆచార్య మాచిరెడ్డి రామకృష్ణారెడ్డి, ప్రధాన వక్తగా కడప చిన్మయ మిషన్ అధ్యక్షులు శ్రీ తురీయానంద సరస్వతీ స్వామి, వేమన పద్యాలు గానం చేయడానికి యలవర్తి మధుసూదన్, వందన సమర్పణ చేయడానికి రెడ్డి సేవాసమితి కోశాధికారి గుడ్ల ఆదినారాయణ రెడ్డి విచ్చేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇటీవల రెడ్డి సేవా సమితి నిర్వహించిన వేమన పద్య పఠన పోటీలలో విజేతలైన విద్యార్థినీ,విద్యార్థులకు బహుమతులు అందిస్తారన్నారు. కార్యక్రమానికి ముందుగా అతిథులతో రాజీవ్ మార్గ్ లో ఉన్న వేమన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తారన్నారు.

# గిరిజన ప్రాంతాలలో గొబ్బెమ్మ సందడి

## గౌరమ్మ మా ఇంటికి రావమ్మ అంటూ సంబరాలు



చిట్వేలి మేజర్ న్యూస్ : చిట్వేలి మండల వ్యాప్తంగా ఉన్న గిరిజన యానాది కాలనీలలో గౌరమ్మను అత్యంత భక్తిశ్రద్ధలతో కాలనీవాసులు ఏర్పాటు చేశారు. సంక్రాంతి పండుగ నెల మొదలు నుండి ఈ ప్రక్రియ మొదలవుతుంది. గోవు పేడతో గొబ్బెమ్మను ప్రతిమ పెట్టడంతో పాటు గోవు పేడ పై గౌరమ్మ ప్రతిమను ఏర్పాటు చేసి ఇంటింటికి వెళ్లి గొబ్బియాలు అంటూ పాటలు పాడుతూ అమ్మవారిని ఆనందపరుస్తారు. మండలంలోని రాజు కుంట గ్రామపంచాయతీలో గొబ్బెమ్మను ఏర్పాటు చేయడంలో సంబరాలు నిర్వహించడంలో ముందు వరుసలో ఉంటుంది. పాతకాలపు పద్ధతులు వంటివి ఆ గ్రామంలో ఇప్పటికీ అక్కడి ప్రజలు నిర్వహిస్తారు. ఇక గిరిజన కాలనీవాసుల పరిస్థితి వారి సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం ఆనందోత్సాహాల నడుమ సంక్రాంతి మూడు రోజులపాటు పండుగను జరుపుకుంటూ గౌరమ్మను ఏర్పాటు చేసి సంక్రాంతి వెళ్లిన మరుసటి రోజు రాత్రి ఊరేగింపుగా తీసుకువెళ్లి. గౌరమ్మ తల్లిని నదిలో కలిపేస్తారు. ఆ ఘట్టం అక్కడికి పూర్తవుతుంది. గిరిజనుల మేళ తాళాలు వినసొంపుగా ఉంటాయి. పిల్లలు పెద్దలు ముసలి ముతక అన్న తేడా లేకుండా గౌరమ్మ తల్లి వద్ద చిందులేసి ఆడతారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారికి కార్యక్రమాలను నిర్వహిస్తారు. గొబ్బెమ్మను ఏర్పాటుచేసిన ప్రాంతాలలో ఆయా గ్రామాలలో ప్రత్యేక అలంకారాలు కూడా ఆ గ్రామమంతా నిర్వహిస్తారు. ముఖ్యంగా గిరిజన కాలనీలో ఏర్పాటు చేసి వారి చిందులు చూసేందుకు సుదూర ప్రాంతాల నుండి కూడా ఆ గిరిజన ప్రాంతాలకు వెళ్లి వారి చిందులు చూసి ఆనందించేవారు ఎందరో ఉన్నారు. ఇప్పటికీ గొబ్బెమ్మను ఏర్పాటు చేసిన ప్రాంతంలో పూర్వీకులు చెప్పిన విధంగా గౌరమ్మ కొలువు తీరుతుంది. కొలువుతీరినప్పుడు నదిలో కలిపేంతవరకు ప్రతిరోజు అమ్మవారికి ఇంటింటికి తిరుగుతూ మహిళలు గౌరమ్మను చేత పట్టి అమ్మవారి పాటలు పాడుతూ భజన బృందాలుగా పలు గ్రామాల్లో కూడా ఏర్పాటు చేశారు. గౌరమ్మ సందడి ప్రతి పల్లెలోను ఈ సంస్కృతిని ఇప్పటికి ప్రజలు పాటిస్తున్నారు.

# వెంకటేశ్వర స్వామి ఆలయంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు



సింహాద్రిపురం మేజర్ న్యూస్: సింహాద్రిపురం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం ఆవరణలో బుదవారం మహిళలు కు ముగ్గుల పోటీలు నిర్వహించారు సంక్రాంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ పోటీల్లో 48 మంది మహిళలు పాల్గొని అందమైన రంగ వల్లూలు తీర్చి దిద్దారు కాగా మహిళలు సంక్రాంతి ఔ నత్యాన్ని ఈ ముగ్గులు ద్వారా వెలికి తీశారు. న్యాయ నిర్ణేతగా విశ్రాంత ప్రిన్సిపల్ సదాశివారెడ్డి వ్యవహరించారు మొదటి బహు మతి క్రింద శ్వేత 2 వబహుమతి అమృత 3 బహుమతి అరుణ 4 బహుమతి మౌనిక 5 వ బహుమతి హరి ప్రియ కైవసం చేసుకున్నారు కాగా 6 బహుహుమతి క్రింద 9 మందికి బహుమతులను ప్రదానం చేసారు పోటీల్లో పాల్గొన్న మిగతా 34 మహిళలకు హాట్ బాక్సులను ప్రదానం చేసారు ఆలయ కమిటీ ఆధ్వర్యం లో ఈ పోటీలను నిర్వహించారు కార్యక్రమం లో రిటైర్డ్ ప్రిన్సిపల్ సదాశివారెడ్డి ఆలయ కమిటీ సభ్యులు మహేశ్వర రెడ్డి జయరామిరెడ్డి ఉసేన్ పీరా కమలనాథరెడ్డి బాబా కిశోర్ సాంబశివారెడ్డి లక్ష్మీ నారాయణ రెడ్డి వెంగళరెడ్డి ఓబులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి పర్వదినాన ప్రతి ఇంట సిరిసంపదలు తులతూగాలి

## - టిడిపి సీనియర్ నేత ఆర్.జె వెంకటేష్ ఆకాంక్ష



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : సంక్రాంతి పర్వదినాన ప్రతి ఇంట సిరిసంపదలు తులతూగాలని టిడిపి సీనియర్ నేత ఆర్.జె.వెంకటేష్ పేర్కొన్నారు.బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ హిందూ పర్వదినాలలో సంక్రాంతి పండుగ ముఖ్యమైందన్నారు. మూడురోజులపాటు భోగి,మకర సంక్రాతి, కనుమలను అత్యంత వైభవంగా జరుగుకుంటారన్నారు.ఈ పండుగ ప్రజల జీవితాల్లో ఆనందం నింపాలని,అష్టైశ్వర్యాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు.ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది తన స్వగ్రామమైనా నారావారిపల్లెలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,యువమంత్రి నారా లోకేష్ బాబు తమ కుటుంబ సభ్యులు సంక్రాంతి వేడుకలలో పాల్గొని సందడి చేశారన్నారు.ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి,పంటలు బాగా పండాలని తద్వారా అన్నదాతల జీవితాలలో ఆనందం వెల్లివిరియాలన్నారు.సీఎం చంద్రబాబు నాయుడు పాలనలో ఏపీ,ఎమ్మెల్యే షాజహాన్ బాషా సారధ్యంలో మదనపల్లి నియోజకవర్గం సుభిక్షంగా మారాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

# కరిమిరెడ్డి ప్రీతి భౌతికకాయానికి నివాళులర్పించిన మంత్రి మండిపల్లి



గాలివీడు,మేజర్ న్యూస్; బుధవారం ఉదయం మండలంలోని గోరాన్ చెరువు గ్రామం, కరిమిరెడ్డిగారిపల్లి కి చెందిన టీడీపీ నాయకులు కరిమిరెడ్డి కుమార్ రెడ్డి కూతురు ప్రీతి (18) అనారోగ్య కారణాల వల్ల మృతి చెందిన విషయం తెలుసుకొని బాలిక మృతదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి .ఈ కార్యక్రమం లో పలువురు మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అమ్మవారిశాల వీధిలో ఘనంగా భోగి వేడుకలు ..!

## అమ్మవారిశాల యూత్ ఆధ్వర్యంలో భోగి మంటలు



బద్వేల్ మేజర్ న్యూస్ : బద్వేల్ పట్టణంలో అమ్మవారి శాల వీధిలో సంక్రాంతి పండగలో మొదటి రోజు భోగి వేడుకలను ఘనంగా నిర్వహించారు . ప్రజలు అత్యంత ఉత్సాహంతో భోగి పండుగను అత్యంత వైభవంగా జరుపుకున్నారు ఎన్నడూ లేనివిధంగా తెల్లవారుజామున 3 గంటల నుంచి భోగిమంటలు వేసి పాతదాన్ని వదిలేసి కొత్త దానికి ఆహ్వానం పలుకుతూ భోగి వేడుకలను జరుపుకున్నారు . అలాగే తలంటు స్నానం చేయడం వంటివి ప్రజలలో ఉత్సాహాన్ని నింపాయి ప్రతి ఏడాది సంక్రాంతి పండుగకు సొంత ఊర్లోకి రావడం మూడు రోజులు పాటు ఈ పండుగను అత్యంత వైభవంగా జరుపుకోవడం ఆనవాయితీ. చిన్న, పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు ఈ సంక్రాంతి పండగలో భాగస్వాములై జరుపుకోవడం సాంప్రదాయం. ఎక్కడో దూర ప్రాంతాలలో ఉన్న వారు కూడా తమ సొంత ఊరికి రావడం, ఇంటి వద్ద తమకు తోచిన వివిధ రకాల పిండి వంటలు చేసుకోవడం విందు భోజనం చేయడం ఆనవాయితీ. ఇది ప్రతి ఒక్కరు ఈ పండుగను అత్యంత ఉత్సాహంగా జరుపుకోవడం, ఆఖరి రోజున పశువులను అలంకరించి వాటికి పూజలు చేయడం ఆనవాయితి. ఈ ఏడాది సంక్రాంతి పండగ పట్టణంలోని ప్రజలు అత్యంత వైభవంగా జరుపుకున్నారు . అనంతరం అమ్మవారి శాల వీధిలో యూత్ మాట్లాడుతూ కొలపర్తి శరత్, పుచ్చేటి బాల సుబ్రహ్మణ్యం, కుప్పం వెంకట లోకేష్, సుబ్రహ్మణ్యం శర్మ, కొలిశెట్టి సుబ్రహ్మణ్యం, గంగిశెట్టి కృష్ణవంశీ, చలపాటి అనీష్ , పుచ్చేటి వెంకటసుబ్బయ్య పలువురు ప్రజలు అందరికీ భోగి శుభాకాంక్షలు తెలియజేశారు.

# దువ్వూరు మండలంలో ఘనంగా భోగి సంబరాలు

## - తెల్లవారుజాము నుంచి భోగి మంటలు



దువ్వూరు, మేజర్ న్యూస్ : దువ్వూరు మండలంలో అన్ని గ్రామాలలో యువకుల ఆధ్వర్యంలో భోగి సంబరాలు బుధవారం ఘనంగా జరిగాయి. తెల్లవారుజామునే కుటుంబం సభ్యుల సమక్షంలో భోగి మంటలు వెలిగించి సంబరాలు చేసుకున్నారు. భోగి మంటలు చుట్టూ పాటలు పాడుతూ నృత్యాన్ని చేశారు. ఇతర ప్రాంతాల్లో చదువుతున్న యువకులు ఉద్యోగాలు చేస్తున్న వారు అందరూ కలసి తరలిరావడంతో గ్రామాలలోసందడి నెలకొంది. పండుగ కోలాహలంతో, భోగి మంటల కాంతితో సరికొత్త శోభను సంతరించుకున్నాయి. అన్ని గ్రామాలలో కుటుంబ సభ్యులు, స్నేహితుల మధ్యకు వెళ్లి వారిని ఆత్మీయంగా పలకరిస్తూ ఒకరికి ఒకరు బోగి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. నేడు మకర సంక్రాంతి, రేపు కనుమ పండుగలు నిర్వహిస్తున్నట్లు ఆయా గ్రామ ప్రజలు తెలియజేశారు. చాలా గ్రామాలలో ఆటల పోటీలు నిర్వహిస్తూ సందడి చేసుకున్నారు. గుడిపాడు గ్రామంలో కొత్త రామాలయం నందు మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించి, గెలిచిన మహిళలకు మొదటి బహుమతి 5000 ,రెండవ బహుమతి 3000 , మూడవ బహుమతి2000 బహుమతులను కమిటీ పెద్దలు అందజేశారు.

# పది వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించిన షేక్ అబ్దుల్లా జట్టు...



రాజంపేట మేజర్ న్యూస్: రాజంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో బుధవారం రాజంపేట క్రికెట్ క్లబ్ (ఆర్ సీసీ) వెటరన్ క్రికెట్ ప్లేయర్స్ మధ్య జరిగిన ఆత్మీయ క్రికెట్ మ్యాచ్ లో షేక్ అబ్దుల్లా జట్టు పది వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన వడ్డే రమణ టీమ్ నిర్ణీత 12 ఓవర్ లలో ఆరు వికెట్ల నష్టానికి 63 పరుగులు చేసింది. 64 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ చేపట్టిన షేక్ అబ్దుల్లా జట్టు ఓపెనర్ ప్లేయర్స్ తొలుత నెమ్మదిగా ఆడారు. అనంతరం బరిలోకి దిగిన పోలా సాయి వైభవ్ రెడ్డి మూడు ఫోర్ లు, మూడు సిక్స్ లతో స్కోర్ బోర్డును పరుగులు పెట్టించారు. సాయి వైభవ్ రెడ్డి 31 పరుగులు చేయడంతో అబ్దుల్లా జట్టు సునాయాసంగా విజయ తీరానికి చేరుకుంది. ఇదిలా ఉంటే రిటైర్డ్ హెడ్ మాస్టర్ శంకర్ రాజు, అన్నమాచార్య యూనివర్సిటీ ఉద్యోగి రంగా అంపైరింగ్ చేశారు. అర్ సీసీ ప్లేయర్స్ మధ్య క్రికెట్ మ్యాచ్ ఆద్యంతం ఉల్లాసంగా, ఉత్సాహ భరితంగా సాగింది. ఈ సందర్భంగా మైక్ లో కామెంటరీ తరహాలో ఆర్ సీసీ ప్లేయర్స్ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందం గా గడిపారు. ఏది ఏమైనా ప్రస్తుతం మనుషుల మధ్య ఆత్మీయతలు తగ్గిపోయి, ఎవరికి వారు గా ఉంటున్న ఈరోజుల్లో మూడు దశాబ్దాల క్రితం ఆర్ సీసీ ద్వారా క్రికెట్ ఆడిన సీనియర్ ప్లేయర్స్ తో పాటు జూనియర్ ప్లేయర్స్ సంక్రాంతి సందర్భంగా ఎన్ని పనులు ఉన్నా, ఎంత బిజీగా ఉన్నా చిన్నప్పుడు రాజంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో క్రికెట్ మ్యాచ్ ప్రాక్టీసు చేసిన చోటే ఆత్మీయంగా కలుసుకొని క్రికెట్ ఆడటం విశేషంగా చెప్పుకోవాలి.

# ప్రశాంతమైన వాతావరణంలో సంక్రాంతిని జరుపుకోవాలి

## - ప్రజలకు నిమ్మనపల్లె ఎస్.ఐ రామకృష్ణ సూచనలు



మదనపల్లె : సంక్రాంతి పర్వదినాన్ని ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని నిమ్మనపల్లె ఎస్.ఐ రామకృష్ణ సూచించారు.ఈ సందర్భంగా బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామాలలో సంక్రాంతి పండుగ శోభ సంతరించుకుందన్నారు.సంక్రాంతి నెపంతో కోడిపందేలు,జూదం,ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.మండలంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అదేవిధంగా ప్రజల సంతోషాల నడుమ సంక్రాంతి పండుగను జరుపుకోవాలని ఆయన కోరుకున్నారు.

## మైదుకూరులో ప్రశాంతంగా సంక్రాంతి వేడుకలు జరుపుకోవాలి - అర్బన్ సి.ఐ. కె. రమణారెడ్డి



మైదుకూరు మేజర్ న్యూస్ : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మైదుకూరు పట్టణంలో వెలిసిన శ్రీ మాధవరాయ స్వామి ఊరేగింపు అత్యంత భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని మైదుకూరు అర్బన్ ఇన్ స్పెక్టర్ పిలుపునిచ్చారు. మైదుకూరు పోలీస్ స్టేషన్ ఆవరణలో పండుగ ఏర్పాట్లు మరియు భద్రతపై పీస్ కమిటీ (శాంతి సంఘం) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఐ. రమణారెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని ప్రజలందరూ సోదరభావంతో పండుగను జరుపుకోవాలని, స్వామివారి ఊరేగింపు సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో సుమారు 50 మంది పీస్ కమిటీ సభ్యులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు. ఊరేగింపు మార్గాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా, క్రమశిక్షణతో వ్యవహరించాలని సభ్యులకు సూచించారు. పండుగ వేళ ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో ముందుకు సాగాలని పోలీస్ అధికారులు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు అర్బన్ ఎస్.ఐ కె. చిరంజీవి మరియు సిబ్బంది పాల్గొని భద్రతా చర్యలపై సూచనలు తెలిపారు.

## పట్టు నిలుపుకొన్న పిపిఎన్ ప్రసాద్

### మఠాధిపతి నియామకంలో కీలక పాత్ర



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్. నాలుగైదు సంవత్సరాలుగా వివిధ మలుపులు తిరుగుతూ వచ్చిన బ్రహ్మంగారి మఠం మఠాధిపతి వ్యవహారం కులిక్కి తేవడంలో పిపిఎన్ ప్రసాద్ కీలక పాత్ర. పాలిటెక్నిక్ కళాశాలలో లెక్చరర్ గా పనిచేస్తున్న పి పి ఎన్ ప్రసాద్ పొలిటికల్ వ్యవహారాలు కోర్టు వ్యవహారాలు చక్కదిద్దడంలో ఆరితేరిన వాడు సోషల్ మీడియా ద్వారా పదుల సంఖ్యలో ప్రముఖ రాజకీయ నాయకుల తొ పరిచయాలు ఏర్పడ్డాయి వెంకటాద్రి స్వామికి దగ్గర బంధువైన ప్రసాదు కీలకమైన సమయాల్లో విజయవాడలో మకాం వేసి అటు హైకోర్టులో పనులు ధార్మిక పరిషత్తులోనూ పనిని చెక్కబెట్టారు. తనకున్న నాలెడ్జితో మాట తీరుతో అధికారులు కూడా కన్వీనెంట్ చేయగల నేర్పరి. అటు కంది మల్లయ్య పల్లె పుర ప్రజలతో సత్సంబంధాలను కొనసాగిస్తున్న మఠాధిపతి తమ్ముడు దత్తాత్రేయ స్వామి ఆయనకు తోడయ్యారు.. కందిమల్లాయపల్లె ప్రజల్లోనూ నాయకులు అధికారులను ఇదే చర్చ నడుస్తుంది. పిపిఎన్ ప్రసాద్ తన చాకచక్యంతో వెంకటాద్రి స్వామిని మఠాధిపతులు చేశారంటూ వ్యాఖ్యానిస్తున్నారు.

## భోగిమంటల్లో ఉపాధి జీవో కాపీల దహనం



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్. ఉపాదా హామీలు పాత చట్టాన్ని కొనసాగించాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జీవో ప్రతులను భోగిమంటల వేసి దహనం చేశారు. స్థానిక సుందరయ్య నగర్ లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపడుతూ ఉపాధి హామీ చట్టం కొత్త జీవో పై తమకు అనుమానాలు ఉన్నాయని ఈ చట్టం ద్వారా కూలీలకు పని దినాలు తగ్గే అవకాశం ఉందని మండల కార్యదర్శి సునీల్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు అప్పుల్లో కొట్టుమిట్టాడుతున్న రాష్ట్రాలు 40% వాటా ఇవ్వటానికి ముందుకు రాలేవని దీంతో పథకం లక్ష్యం దెబ్బతింటుందని గతంలో ఉన్న పథకాన్ని కొనసాగించాలని కోరారు

# శ్రీ బద్దెన కళాపీఠం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు..!





బద్వేల్ మేజర్ న్యూస్ : శ్రీ బద్దెన కళా పీఠం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను వైభవంగా నిర్వహించడం జరిగింది. స్థానిక పెన్షనర్స్ హోమ్ లో ఈరోజు ఉదయం 10 గంటల నుండి వేడుకలను నిర్వహించడం జరిగింది. ఉదయం 9.30 నిమిషాలకు ్గా బాయ్స్ హైస్కూల్ ప్రాంగణంలోని బద్దెన విగ్రహానికి గజమాలను వేసి నివాళులు అర్పించి, తదుపరి సరస్వతి మాత గుడిలోపూజలు చేయడం జరిగింది. అనంతరం ముఖ్యఅతిథిగా విచ్చేసిన సంగీత సాహిత్యనిధి పురస్కార గ్రహీత, సంగీత అవధాని, కవి చంద్ర బిరుదాంకితులు శ్రీ యలమర్తి మధుసూదన గారు కడప నుండి విచ్చేసినారు. వారు సుమతీ శతక ప్రాశస్త్యం గురించి 13వ శతాబ్దము నాటి సామంత రాజు అయిన బద్దెన కవి రాసిన విశిష్టమైన సుమతీ శతకము లోని కందపద్యముల గురించి వివరించి విద్యార్థిని, విద్యార్థులకు, ప్రేక్షకులకు తెలిపారు. తన సంగీతామృతంతో సాహిత్యం జోడించి అందర్నీ ఆకర్షితులను చేశారు. " అక్కరకు రాని చుట్టము మొక్కిన వరమీని వేల్పు"అను పద్యము "బలవంతుడ నాకేమని పలువులతో నిగ్రహించి" అను పద్యము, ఇచ్చునదే విద్య రణమున చొచ్చునదే మగతనంబుఅను పద్యమును అప్పిచ్చువాడు, వైద్యుడు ఎప్పుడు ఎడతెగక పారు ఏరును"లి అను పద్యములు వివరిస్తూ విద్యార్థిని, విద్యార్థులకు పరిచయం చేశారు. సంక్రాంతి పండుగ ప్రాశస్త్యమును బద్దెన కళాపీఠం నిర్వహించే కార్యక్రమాల గురించి వివరించారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న బైసాని శివరామి రెడ్డి గారు బద్దెన కళాపీఠం నిర్వహించు కార్యక్రమాల గురించి ప్రశంసించారు. శ్రీ బద్దెన కళాపీఠం అధ్యక్షులు గంగసాని సాంబశివారెడ్డి మాట్లాడుతూ తెలుగు సంప్రదాయాలను, ఆచారాలు కాపాడేందుకు బద్దెన కళాపీఠం గత 30 సంవత్సరముల నుండి సేవలు అందిస్తుందని అందుకు పట్టణంలోని కళాకారులు, సాహితీప్రియులు సంపూర్ణంగా సహరి సహకరిస్తున్నారని తెలిపారు. సంక్రాంతి సంబరాలలో కళా పీఠం ప్రధాన కార్యదర్శి బలపనూరు శంభూ ప్రసాద్, ఉపాధ్యక్షులు సివి నాగేశ్వరరావు, వాకమల్ల రాఘవరెడ్డి, వాకారామయ్య, గోనుగుంట వెంకటసుబ్బారెడ్డి, ఆర్థిక కార్యదర్శి మన్నేపల్లి రాజయ్య, సాంస్కృతిక కార్యదర్శులు చింతంరెడ్డి రామచంద్రారెడ్డి, కోటపాటి ఓబులేసు కార్యదర్శులు కత్తి బ్రహ్మయ్య, బోధన బోయిన మల్లికార్జునరావు కె.వి సుభాష్ కుమార్, పీవీ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. 22 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలలో ఒక్కొక్క పాఠశాలలో పోటీలు నిర్వహించి అందులో ముగ్గురిని ఎన్నిక చేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు మరియు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఆయా పాఠశాలల నుండి ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పొలతల క్షేత్రంలో వైభవంగా సంక్రాంతి సంబరాలు



పెండ్లి మర్రి, మేజర్ న్యూస్ : పెండ్లిమర్రి మండలం గంగన్న పల్లె పంచాయతీ శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానము పొలతల నందు సంక్రాంతి సంబరాలు వైభవంగా జరిగాయి -2026 సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణాధికారి మూడే క్రిష్ణా నాయక్ ఆలయ చైర్మన్ శిరిగి రెడ్డి రాజారెడ్డి ఆధ్వర్యంలో లిమహిళలు కు ముగ్గుల పోటీలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పోటీలలో పెద్ద ఎత్తున మహిళలు చిన్న పిల్లలు పాల్గొనడం జరిగింది. మొదటి బహుమతి రూ.5000.00 శ్రీమతి సి. చంద్ర కళావతి, సి.కె దిన్నె వారు రెండవ బహుమతి రూ.3000.00 కె. శ్రావణి , పెసలవండ్ల పల్లె , మూడవ బహుమతి రూ. 2000.00 ఎ. విజయ లక్ష్మి గంగనపల్లి వారు సాధించడం జరిగింది. ఈ ముగ్గుల పోటిల లో పాల్గొని బహుమతులు రాని సుమారుగా 20 మంది మహిళలకుజశీఅంశీశ్రీఫ్ఆశీఅ బహుమతులు గా ప్రతి ఒక్కరి రూ. 500 చొప్పున ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమములో ఆలయ అర్చకులు , సిబ్బంది భక్తులు పాల్గొనడం జరిగింది.

# కేంద్ర ప్రభుత్వం తెచ్చిన వి. బి.జి.రామ్ జీ స్కీం ను వెంటనే రద్దు చేయాలి

### జీవో ను దగ్ధం చేసిన వ్యవసాయ కార్మిక సంఘం ప్రతినిధులు



కలసపాడు:మేజర్ న్యూస్: 2005లో సంవత్సరంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయడంతో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియా గాంధీ ఆధ్వర్యంలో పేద బడుగు వర్గాల ప్రజలు జాతీయ స్థాయిలో ఉపాధి పథకం అమలుకు శ్రీకారం చుట్టారు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంలో దివంగత ముఖ్యమంత్రి వై యస్ రాజశేఖర్ రెడ్డి ఉపాధిహామీ పథకం అమలుకు శ్రీకారం చుట్టారు.అప్పటినుండి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలుకు శ్రీకారం చుట్టారు. నాటి నుండి నేటి వరకు పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన గ్రామీణ ఉపాధి కూలీలకు గ్యారెంటీ అనే పథకం అమలుకు నోచుకోలేదు.యిటివల ప్రదాన మంత్రి నరేంద్ర మోడీ జాతిపిత మహాత్మా గాంధీ పేరు స్థానంలో జి రాంజీ పేరుతో తెచ్చిన నూతన చట్టం వల్ల 20 కోట్ల మంది గ్రామీణ పేదలకు తీవ్రమైన నష్టం జరుగు తుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సగిలి గురవయ్యఆరోపించారు. బుధవారం ఉదయం కలసపాడు మండలం ముద్దం వారిపల్లె గ్రామంలో ఉపాధి కూలీలు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భోగి మంటలలో వి.బి.జి.రాంజీ స్కీమ్ జీవోలను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు యంబడి పోలయ్య మాట్లాడుతూ,2005 ఉపాధి హామీ చట్టం అమలుతో గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలనతో పాటు, సామాజిక న్యాయం, ఆర్థిక స్వాతంత్రంతోపాటు భూస్వామ్య వర్గాలతో బేరమాడే శక్తి పేదలకు కల్పించింది. లక్షలాది ఎకరాల పేదల భూమీ అభివృద్ధి జరిగింది కరోనా సమయములో దేశమంతా చిన్న భిన్నమైన గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు ద్వారా కోట్లాదిమందికి ఉపాధి చూపించి అన్నం పెట్టింది. ఆంధ్రప్రదేశ్ లో వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించింది.ఇంతటి ప్రాధాన్యత కలిగిన చట్టాన్ని మరింత బలోపేతం చేయాల్సింది పోయి ఆ చట్టంలోని కీలకమైనటువంటి అంశాలు గ్యారెంటీ మరియు 90:10 ని రద్దుచేసి రాష్ట్రాలకు భారం పడేలా 40% నిధులు ఖర్చు పెట్టాలని మరియు 73, 74 పంచాయతీరాజ్ చట్టానికి విరుద్ధంగా స్థానిక సంస్థలకు అధికారాలు లేకుండా పని హక్కును కాలరాస్తూ జి రాంజీ చట్టం చేయడం కోట్లాదిమంది పేదలకు తీవ్రమైన నష్టం జరుగుతుంది. కాబట్టి 2005 మహాత్మా గాంధీ పేరు మీద ఉన్న చట్టాన్ని యధా విధంగా అమలు చేసి ఆ చట్టాన్ని మరింత బలం చేస్తూ కుటుంబానికి రెండు వందల రోజులు పని కేంద్ర బడ్జెట్లో రెండున్నర లక్షల కోట్లు కేటాయించాలని నూతనంగా తెచ్చిన జి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రంలో జెమ్స్, దావీదు, నాగన్న, వెంకటయ్య, ప్రమీల, లూర్దమ్మ భారతి, పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరికి నాణ్యమైన భోజనం అందించాలి

### వెంకటాపురంలో హొటల్‌ను ప్రారంభించిన టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి



**పులివెందుల, మేజర్‌న్యూస్:** హొటల్కు వచ్చే ప్రతి ఒక్కరికి నాణ్యమైన భోజనం అందించి, ప్రజల మన్ననలను పొందినప్పుడే వ్యాపారంగంలో రాణించ గలుగుతారని పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి బీటెక్ రవి అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపురంలో టీడీపీ కార్యకర్త వేణుగోపాల్ నూతనంగా ఏర్పాటు చేసిన హొటల్‌ను పులివెందుల నియోజ కవర్గ టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయడం అభినందనీయమని పేర్కొన్నారు. వేణుగోపాల్ రెడ్డి హొటల్ వ్యాపారంలో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కడప జిల్లా ప్రజలకు, రైతులకు సంక్రాంతి శుభాకాంక్షలు

### మంచూరు సూర్యనారాయణ రెడ్డి



**అట్లూరు, మేజర్‌న్యూస్:** కడప జిల్లా ప్రజలకు, రైతులకు కడప డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ అని ప్రజలందరి జీవితాలలో కొత్త వెలుగులు నింపి అందరి కుటుంబాలలో భోగభాగ్యాలను, సుఖ సంతోషాలను కలిగి ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలు సిరిసంపదలతో ప్రజలందరూ ఆనందంగా ఈ సంక్రాంతి, కనుమ పండుగ జరుపుకోవాలని పేర్కొన్నారుద.

## అట్లూరు మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

### టిడిపి మండల యువ నాయకులు పాలకొండు రాజశేఖర్ రెడ్డి



**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండల ప్రజలకు, ఎన్డీఏ కూటమి నాయకులకు, కార్యకర్తలకు అట్లూరు మండల టిడిపి యువ నాయకుడు పాలకొండు రాజశేఖర్ రెడ్డి సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని సుఖ సంతోషాలు, సిరిసంపదలను కలిగివుండి ఆనందకరమైన జీవితాన్ని ఈ సంక్రాంతి పండుగ అందించాలని ఆయన ఆకాంక్షించారు

## సంక్రాంతి పండుగను సంతోషంగా జరుపుకోవాలి

### జనసేన నేత దాసరి రవిశంకర్



వేంపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరూ సంక్రాంతి పండుగను కుటుంబ సభ్యుల మధ్య సంతోషంగా జరుపుకోవాలని జనసేన నేత డా.దాసరి రవిశంకర్ అన్నారు. సంక్రాంతి అనేది తెలుగు ప్రజల సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక అని, కుటుంబ సభ్యులంతా ఒకచోటుకీ చేరి ఆనందంగా జరుపుకునే పండుగని వెల్లడించారు. జిల్లా, నియోజకవర్గ ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# పేద విద్యార్థులకు నాణ్యమైన వైద్య విద్యను దూరం చేసే జి.ఓ నంబరు 590, 847 రద్దు చేసే వరకు పోరాటం

### సిపిఐ పులివెందుల ఏరియా సమితి ఆధ్వర్యంలో భోగిమంటల్లో పులివెందుల మెడికల్ కాలేజీ వద్ద జీవో పత్రాల దగ్ధం



పులివెందుల, మేజర్‌న్యూస్ : సామాన్యులకు వైద్య విద్య, వైద్యం దూరం చేసే మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ జివో నెం 590, 847 రద్దు చేసే వరకు పోరాటం చేస్తామని బుధవారం పులివెందుల మెడికల్ కాలేజీ వద్ద బోగిమంటల్లో జి ఓ ప్రతుల దగ్ధంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల వలరాజు సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాతూ ప్రభుత్వం నూతన వైద్య కళాశాలల్లో పబ్లిక్-ప్రైవేట్ పార్ట్నర్ షిప్ విధానాన్ని అమలు చేయాలని చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అత్యంత ప్రమాదకరమైనది అన్నారు. ఈ విధానం సామాజిక న్యాయం, విద్యార్థుల హక్కులు, ఉపాధి భద్రత, పేద, మధ్యతరగతి వర్గాల భవిష్యత్తుపై తీవ్రమైన ప్రతికూల ప్రభావాలు చూపుతుంది అని హెచ్చరించారు. ఇది రాజ్యాంగంలోని మౌలిక సూత్రాలకు విరుద్ధమై, సామాజిక వర్గాల అభ్యున్నతికి భంగం కలిగించే చర్య అన్నారు. రాష్ట్రంలోని 10 నూతన ప్రభుత్వ వైద్య కళాశాలలను పిపిపి విధానంలో ప్రైవేటీకరించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం జీవో నంబర్ 590ని జారీ చేయడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఇది కేవలం వైద్య విద్య వెనుక ఉన్న సామాజిక లక్ష్యాన్ని కాకుండా, ఆ విద్యకు అనుబంధమైన ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందే పేద ప్రజల వైద్య సేవలకు కూడా దూరం కలిగిస్తుంది. ప్రభుత్వ రంగంలోని స్థిరమైన ఉద్యోగ అవకాశాలు నిరుద్యోగ యువతకి అందకుండా పోతాయి. ప్రజల ఆరోగ్య హక్కులు, ప్రభుత్వ వైద్య విద్యా వ్యవస్థలు విచ్ఛిన్నమవుతాయి అని పేర్కొన్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ 9న రాష్ట్ర ప్రభుత్వం జివో నెం: 590 విడుదల చేయడం ద్వారా మార్కాపురం, మదనపల్లి, ఆదోని, పులివెందుల, పెనుగొండ, పాలకొల్లు, అమలాపురం, నర్సీపట్నం, బాపట్ల, పార్వతీపురం ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన నూతన ప్రభుత్వ వైద్య కళాశాలలను పిపిపి పరిధిలోకి తీసుకురావడం దుర్మార్గం. గత వైసిపి ప్రభుత్వం కొత్తగా 17 వైద్య కళాశాలల ఏర్పాటుతో రాష్ట్రంలో వైద్య సీట్ల సంఖ్య పెరుగుతుందని, వేలాది యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అశించడం జరిగింది. కాని గత ప్రభుత్వం జివో నెం: 107, 108లు తీసుకొచ్చి సెల్ఫ్ ఫైనాన్స్ ద్వారా ఆయా మెడికల్ కాలేజీలలో సీట్లను భర్తీ చేయాలని నిర్ణయించింది. జివో నెం: 107, 108 రద్దు చేయాలని వామపక్ష, విద్యార్థి, యువజన సంఘాలు తీవ్రంగా ఉద్యమించాయి. యాజమాన్య కోటా సీటుకు రూ.12 లక్షలు, ఎన్ఆర్ఐ కోటా సీటుకు రూ.20 లక్షలు వసూలు చేస్తున్నారంటూ ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం, జనసేన పార్టీలు తీవ్రంగా విమర్శించాయి. కాని అధికారం చేపట్టాక అదే కూటమి పార్టీలు జివోలు 107, 108ను రద్దు చేయకపోగా వైద్య విద్యను పిపిపి విధానంలో పూర్తిగా ప్రైవేటుకు అప్పగించేందుకు నిర్ణయం తీసుకోవడం అన్యాయం. మెడికల్ కాలేజీల పిపిపి విధానం వలన ప్రభుత్వ భూములు, భవనాలు, వసతులు, కాలేజీల ఆనుపత్రులు దాదాపు 60 ఏళ్లపాటు ప్రైవేటు సంస్థల చేతులల్లోకి వెళ్లిపోతాయి. మొత్తం 1,500 సీట్లు త్వరగా అందుబాటులోకి వస్తాయని, అందులో 75 శాతం సీట్లు కన్వీనర్ కోటా కింద పేదలకు లభిస్తాయని ప్రభుత్వం చెబుతున్నా, 25 శాతం యాజమాన్య కోటా సీట్లను (375 సీట్లు) ఒకొక్కటి రూ.50 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు విక్రయించే అవకాశం ఉంది. దీంతో పేద, మధ్యతరగతి వర్గాలకి వైద్య విద్య అందని ద్రాక్షగా మారడమేగాక వైద్యవిద్యలో నాణ్యత, పారదర్శకత లోపించే ప్రమాదముంది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో 70 శాతం పడకలు ఉచిత వైద్యసేవల కోసం అందుబాటులో ఉంటాయని ప్రభుత్వం చెబుతున్నా, మిగిలిన 30 శాతం చెల్లింపు పడకల కారణంగా అత్యవసర పరిస్థితులలో పేదలకు చికిత్స అవకాశాలు తగ్గే ప్రమాదముంది. ప్రజలకు ఆరోగ్య సేవ లోపిస్తుంది. పేద, రిజర్వేషన్ వర్గాలకు వైద్య విద్య సీట్లు అందకుండా పోతాయి. ఇది ప్రభుత్వ ఉద్యోగ భద్రతను, రిజర్వేషన్ హక్కులను బలహీనపరచడమే.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అభిప్రాయాన్ని గౌరవించి జివో నెం: 590 తక్షణమే ఉపసంహరించాలి. గత ప్రభుత్వం తీసుకొచ్చిన జివోలు 107, 108లను రద్దుచేయాలి. నూతన వైద్య కళాశాలలను పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోనే నిర్మించి, నిర్వహించాలి. వాటిని శాశ్వత ప్రభుత్వ, ప్రజా ఆస్తులుగా నిలిపి, పేద ప్రజల వైద్య విద్య హక్కును, సామాజిక న్యాయాన్ని, భవిష్యత్ తరాల అవకాశాలను కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ పులివెందుల ఏరియా సహాయ కార్యదర్శి కొత్త కాల్వ బ్రహ్మం, ఏ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బత్తల శివతేజ ఏఐటిసి ఏరియా నాయకులు బత్తల మల్లేష్ పార్టీ సిపిఐ పులివెందుల పట్టణ నాయకులు సుభాన్ భాష, జగదీష్ ,రూపకాంత్ ,విద్యార్థి నాయకులు బి.ఈశ్వరయ్య ,శశిధర్ వీరా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కడప శిల్పారామంలో ఘనంగా భోగి

### సాంస్కృతిక కార్యక్రమాలతో కళకళ కడప





**కడప రిమ్స్, మేజర్‌న్యూస్ :**సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పాత జీవితం పోయి కొత్త జీవితానికి నాంది పలుకుతూ, భోగైశ్వర్యాలు కలగాలని ఆకాంక్షిస్తూ నిర్వహించే భోగి పండుగలో భాగంగా కడప శిల్పారామంలో భోగి మంటను ఘనంగా వెలిగించారు. మన జీవితాల్లో వెలుగుకు ప్రతీకగా భావించే భోగి మంట కార్యక్రమానికి శిల్పారామానికి విచ్చేసిన సందర్శకులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. భోగి మంట అనంతరం సాంస్కృతిక కళావేదికపై మిస్పా వారి సహకారంతో కడప నగరానికి చెందిన మినూ డాన్స్ అకాడమీ బృందం పల్లె జానపదాలు, శాస్త్రీయ నృత్యాలు, సినీ నృత్యాలతో ప్రదర్శనలు నిర్వహించి ప్రేక్షకులను ఉల్లాసపరిచారు. కళాకారుల నృత్య ప్రదర్శనలకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమాలు శిల్పారామం పరిపాలన అధికారి ఎస్. కృష్ణ ప్రసాద్, ఏ.ఇ. వెంకటసుబ్బయ్యల పర్యవేక్షణలో విజయవంతంగా నిర్వహించబడినట్లు నిర్వాహకులు తెలిపారు.

## నేడు లింగారెడ్డిపల్లిలో ఆటల పోటీలు

కలసపాడు మేజర్‌న్యూస్: సంక్రాంతి పండుగను పురస్కరించికొని కలసపాడు మండలం లింగారెడ్డిపల్లి లో ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని కొత్తపల్లి చిన్నరంగారెడ్డి తెలిపారు. చిలమల గంగయ్య, రితీష్ రెడ్డి యువసేన నాయకులు గోడి వినోద్ రెడ్డి, పోకల వెంగరాయుడు, చిలమల సుధాకర్, మనోజ్ ల ఆధ్వర్యంలో ఉదయం నుండి సాయంత్రం వరకు ముగ్గుల పోటీలకు ఫస్ట్ ప్రైజ్ :5116, సెకండ్ ప్రైజ్ - 3116, థర్డ్ ప్రైజ్ -1116, పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు ఇవ్వడం జరుగుతుంది.వీటితో పాటు కోకో, చైర్స్, రన్నింగ్, మ్యూజికల్ చైర్ కార్యక్రమక్సములు కలవు. కార్యక్రమాలు వుంటాయన్నారు. మండలంలోని ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు